నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 25-8-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 19 పేజీలు:6 వెల: రూ.1/-

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పట్నం మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 24: కేబినెట్ మంత్రిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మహేందర్‌రెడ్డి చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు హాజరయ్యారు.

రెండ్రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్.. మంత్రి సబితా ఇంద్రారెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 24: పాఠశాల విద్యకు సంబంధించి టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. 6,500 పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. పాఠశాల విద్యలో 5,089 పోస్టులు, ప్రత్యేక విద్యార్థుల పాఠశాలల్లో 1523 పోస్టుల భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈసారి టీఎస్‌పీఎస్సీ ద్వారా కాకుండా డీఎస్సీ ద్వారానే పోస్టుల భర్తీ చేస్తామని చెప్పారు. దీనికి సంబంధించి రెండ్రోజుల్లోనే నోటిఫికేషన్, విధివిధానాలను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రెండ్రోజుల్లోనే జిల్లా కలెక్టర్లు డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తారన్నారు. ఈ మేరకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు.

విద్యారంగంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది విద్యారంగానికి రూ.29,613 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. గురుకులాల్లో మనందరం గర్వపడేలా నత్పలితాలు వస్తున్నాయని అన్నారు. కొన్ని గురుకులాలను డిగ్రీ కాలేజీ స్థాయికి అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. గురుకులాల్లో 11,714 పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 5,310 టీచర్ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను ఇప్పటికే క్రమబద్ధీకరించామని చెప్పారు. అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో మరిన్ని పోస్టులను భర్తీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో 3,140 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. మిగిలిన ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టామన్నారు

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి ఆగస్టు 24 : తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శం. దేశంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేస్తున్నది మన మహిళలే. రాష్ట్రంలో లాగా దేశంలో ఎక్కడా మహిళలు ఆర్థికంగా ఎదగలేదు. మిగతా రాష్ట్రాలలో పరిస్థితులు మరింత అధ్వానంగా ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించి 6 గ్రామైక్య సంఘాల మహా సభలు పాలకుర్తిలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగాయి.

ఈ మహా సభలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాపాల ఫలితంగానే ప్రజలు కష్టాల పడాల్సి వస్తుందన్నారు. బీజేపీ పాలనలో మరింత దిగజారిన పరిస్థితి మనం చూస్తున్నాం. అందుకే సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి పని చేయాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగితే, ఆ కుటుంబం, సమాజం, గ్రామం రాష్ట్రం, దేశం, ప్రపంచమే బాగు పడుతుందని తెలిపారు. అనంతరం మహిళా సంఘాలకు ఐదు కోట్ల రూపాయల విలువైన రుణాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు, మహిళా సంఘాల పాలక వర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి ఫిడే వరల్డ్ కప్ ట్రోఫీని సొంతం చేసుకున్నా కార్ల్‌సన్ఫిడే

న్యూ డిల్లీ ఆగస్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ఫిడే వరల్డ్ కప్ చాంపియన్‌గా అవతరించాడు. ఉత్కంఠగా జరిగిన ఫైనల్లో అతడు భారత గ్రాండ్‌మాస్టర్ రమేష్‌బాబు ప్రజ్ఞానందపై గెలుపొందాడు. టై బ్రేక్‌లో చివరకు కార్ల్‌సన్ విజయం సాధించి కెరీర్‌లో మొదటి ఫిడే వరల్డ్ కప్ ట్రోఫీని సొంతం చేసుకున్నాడు. అసమాన పోరాటంతో ఆకట్టుకున్న 18 ఏళ్ల ప్రజ్ఞానంద రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్నాడు.

నెటి కందం– నెటికీ అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

తం॥ మేలగు శిక్షణ బాలునిన
చాలగ సాధన నాన్చి శక్తియు నంబై
బాలుని గల మన దేశము
'పోలో' నా మెట్టనిలచె పుణ్యపు జాతకపు!!

(25–8–1975 పోలో ఆటలో భారతదేశం ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది..
25-8-1975 India got World championship in polo..)

–రాధశ్రీ
సెల్:9494481210

తెలంగాణలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట : మంత్రి చామకూర మల్లారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 24:ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలో రూ.4 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేశారు. తూంకుంట, హకీంపేట, దేవరయాంజాల్ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు ఆకర్శితులై బీఆర్ఎస్ లోకి చేరుతున్నారని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. మరోసారి పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత చురుకుగా అమలవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి, తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, కమిషనర్ జేతురామ్‌నాయక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లకు డిపాజిట్లు గల్లంతు

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్లు గల్లంతేనని మంత్రి మల్లారెడ్డి అన్నారు. హకీంపేట ఫేజ్–2లో కాలనీ అధ్యక్షురాలు అమృతరెడ్డి ఆధ్వర్యంలో మల్లేశ్వరి, పావణి, సుధామహి, యాదయ్య, శ్రీకాంత్, కిరణ్‌లతో పాటు వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆదకర్శితులై ఇతర పార్టీల నుంచి భారీగా వలసలు మొదలయ్యాయన్నారు. సింగల్ డిజిట్లకే పరిమితమైన బీజేపీ, కాంగ్రెస్‌లకు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు అవుతాయన్నారు.

రాజేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగస్టు 24: క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వరరావుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. గురువారం నాంపల్లిలోని గృహకల్పలో ఏర్పాటు చేసిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్ యాదవ్ హాజరై రాజేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఉన్నతంగా పని చేస్తూ సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అత్యధిక జీవ వైవిధ్య నగరంగా హైదరాబాద్

–తెలంగాణకు హరితహారంతో ఎటు చూసినా పచ్చదనం– అడుగడుగునా ఆహ్లాదం

-సిఎం కెసిఆర్ చే మంచిరేవుల టెక్ ఫారెస్ట్ పార్కు లో ఈ నెల 26 న 1.25 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం.

–2015 నుండి రాష్ట్రవ్యాప్తంగా నాటిన మొక్కలు::288 కోట్ల 48 లక్షలు

హైదరాబాద్ ఆగస్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అస్తిత్వం కొరకు ఆరాటపడిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పునర్నిర్మాణం దిశగా అభివృద్ధి సంక్షేమ రంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. నేడు ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి ప్రాధాన్యత పెరిగింది. భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన చల్లని వాతావరణాన్ని, స్వచ్ఛమైన గాలి అందించుటకు , జీవ వైవిధ్యతను కాపాడుటకు 2015 లోనే తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హరితహారంతో పచ్చని చెట్లతో అడుగడుగునా ఆహ్లాదం వంచుతున్న ప్రాంతాలుగా తెలంగాణ పల్లెలు, పట్టణాలు ఆవిర్భవించాయి. తెలంగాణకు హరితాహారం కింద 2015 నుంచి ఇప్పటదాకా రూ.11,095 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 288 కోట్ల 48 లక్షలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రపంచంలో చేపట్టిన పెద్ద మానవ ప్రయత్నాల్లో 3 వదిగా హరితహారం గుర్తింపు పొందింది. హరితహారం కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయుటకు ప్రజలను ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నది. ఆయా ప్రాంతాలు, నేలల స్వభావానికి అనువైన, ప్రజలు కోరుకునే రకాల మొక్కలను సరఫరా చేయుటకు రాష్ట్రవ్యాప్తంగా 14,864 నర్సరీలను ఏర్పాటు చేశారు. నర్సరీల్లో ఈ సంవత్సరం 30.29 కోట్ల మొక్కలు పెంచారు. ఈ సీజన్లో 19.29 కోట్ల మొక్కలు నాటనున్నారు. అందులో భాగంగా ఈ నెల 26 న మంచిరేవుల టెక్ ఫారెస్ట్ పార్కు లో చేపట్టే 1 కోటి 25 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమనీ లో రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. తెలంగాణకు హరితాహారం తో 2015 నుంచి ఇప్పటిదాకా దాదాపు 8 % గ్రీన్ కవర్ పెరిగింది. అటవీ పునరుద్ధరణ ప్రక్రియ సత్ఫలితాలు నిస్తున్నది. అందులో భాగంగా 2.03 లక్షల ఎకరాల లో బ్లాక్ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటారు. 13.44 లక్షల ఎకరాల లోని క్షీణించిన అటవీ ప్రాంతనీ పునరుద్ధరినీచబడింది. చీడ పీడల నుంచి రక్షించుటకు 55 కోట్ల చెట్లు, మొక్కలకు రూట్ స్టాక్ ట్రీట్మెంట్ చేశారు. అలాగే అడవుల సంరక్షణ చర్యల్లో భాగంగా అటవీ ప్రాంతాల చుట్టూ 10,980 కిలోమీటర్లు పొడవు కందకాలు తవ్వారు. ఫారెస్ట్ ఫైర్ లైన్లు ఏర్పాటు చేశారు.

–రహదారి ఏవెన్యు ప్లాంటేషన్లు :: 1,00,690 కిలోమీటర్లు
–మల్టీ లెవెల్ రహదారి ప్లాంటేషన్లు:: 20,828 కిలోమీటర్లు
–రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నర్సరీలు::14,864
–ఈ ఏడాది నర్సరీల్లో పెంచిన మొక్కలు::30.29 కోట్లు.
–ప్రస్తుత సీజన్లో నాటే మొక్కలు లక్ష్యం::19.29 కోట్లు
– పల్లె ప్రకృతి వనాలు::19,472
–బృహత్ పల్లె ప్రకృతి వనాలు::2,077
–164 హరిత వనాల ద్వారా 1.71 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పెంచుతున్న మొక్కలు::1.16 కోట్లు
–ఊఓఆం పరిధిలో 1.6 లక్షల ఎకరాల్లో 188 ఫారెస్ట్ బ్లాకుల అభివృద్ధి.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు గారిచే తేదీ 26-08-2023 న మంచిరేవుల టెక్ పార్కులో ఒకే రోజు 1.25 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమనీ ప్రారంభం.

వార్డు స్థాయి శానిటేషన్‌పై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి- రోనాల్డ్ రోస్

హైదరాబాద్, ఆగస్టు 24:వార్డు స్థాయి శానిటేషన్ పై కార్యాచరణ ప్రణాళికను వారం లోగా సిద్ధం చేయాలని జిహెచ్ ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ జోనల్ పరిధిలో గురువారం ఎస్ఎన్డీపీ, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ పనులు పరిశీలన అనంతరం కమిషనర్ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో శానిటేషన్ అడిషనల్ కమిషనర్, జోనల్ కమిషనర్, డి సి లు, ఏ ఎం హెచ్ ఓ లతో శానిటేషన్ పై సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ? వార్డు స్థాయి శానిటేషన్ ప్రణాళికలో ప్రాథమిక స్థాయి నుండి డంప్ యార్డు వరకు ఏ ఏ చర్యలు తీసుకోవాలో ఆ ప్రణాళికలో ఉండాలని, చెత్త సేకరణ కాకుండా భవన నిర్మాణ వ్యర్థాలు, స్వీపింగ్, లిఫ్టింగ్, ట్రాన్స్ పోర్ట్ వార్డు స్థాయి ప్రణాళికలో పొందు పర్చాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికి తిరిగే స్వచ్ఛ ఆటో రోజు వారి సేకరణపై ఇతరత్ర విషయాలపై ప్రణాళిక రూపొందించారన్నారు. అంతకు ముందు కమిషనర్ ఎస్ ఎన్ డి పీ ద్వారా కరాచీ బేకరి వద్ద మినిస్టర్ రోడ్డులో నిర్మాణాలు పూర్త యిన బ్రిడ్జిలను పరిశీలిం చారు. అదేవిధంగా ధని యాల గుట్ట గ్రేవ్ యార్డ్, పాటిగడ్డ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, బన్సీలాల్ పేట్ వెంట్ల బావిని పరిశీలించారు. కమిషనర్ వెంట అడిషనల్ కమిషనర్ శానిటేషన్ ఉపేందర్ రెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్ లు, ఏ ఎమ్ హెచ్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

డా॥ కందిమళ్ళ భారతికి తెలుగు విశ్వవిద్యాలయం వారి కీర్తి పురస్కారం

హైదరాబాద్, ఆగస్టు 24:ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయశాఖ పూర్వ అధ్యక్షురాలు డా॥ కందిమళ్ళ భారతికి పొ.శ్రీ. తెలుగు విశ్వవిద్యాలయం, గ్రంథాలయ సమాచారశాస్త్రంలో చేస్తున్న విశిష్టమైన కృషికి గుర్తింపుగా కీర్తి పురస్కారాన్ని ప్రకటించింది. తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన సమావేశమైన నిపుణుల కమిటీ ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ ఒక ప్రటకనలో తెలియజేశారు.

1962 డిసెంబర్ 2న హైదరాబాద్ నగరంలో జన్మించిన కందిమళ్ళ భారతి గ్రంథాలయ సమాచారశాస్త్రంలో వరుసగా మూడు స్వర్ణ పతకాలను సాధించారు. ఎం.ఎల్.ఐ.ఎస్సీలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సంపాదించిన భారతికి, అప్పటి భారత ఉపరాష్ట్రపతి (1996) మాన్యులు కృష్ణకాంత్ గారు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. అప్పటి దేశ ప్రధానమంత్రి గౌరవనీయులు ఆటల్‌బిహారీ వాజ్‌పేయి గారి ఆహ్వానం మేరకు భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయస్థాయి ప్రతిభావంతులైన విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.

రెండు దశాబ్దాల పాటు వివిధ కళాశాలల్లో పనిచేసిన భారతి ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయంలో పిహెచ్.డి పూర్తిచేసి, అదే విభాగంలో అధ్యాపకురాలిగా నియమింపబడ్డారు. 2017 నుండి 2022 వరకు ఐదేళ్లపాటు ఉస్మానియా గ్రంథాలయ సమాచార విజ్ఞాన శాఖకు తొలి మహిళా అధ్యక్షురాలిగా, పాఠ్యప్రణాళికా సంఘం అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించారు.

రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల పాఠ్యప్రణాళికా మండలి సభ్యురాలిగా, వివిధ కళాశాలల పాలకమండలి, ఎంపిక కమిటీ సభ్యురాలిగా పని చేశారు.

గ్రంథాలయశాస్త్ర రంగంలో జరిగిన నాలుగు అంతర్జాతీయ సదస్సుల్లో, తొమ్మిది జాతీయస్థాయి సదస్సుల్లో, అయిదు అంతర్జాతీయ మహాసభల్లో పాల్గొన్న డా॥ కందిమళ్ళ భారతి, 12 కార్యశాలలను, ఒక అంతర్జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. యు.జి.సి. అకడమిక్ స్టాఫ్ కాలేజ్ ఆధ్వర్యంలో జరిగిన అధ్యాపకుల పునశ్చరణ తరగతులకు సమన్వయకర్తగా వ్యవహరించారు.

వివిధ ప్రత్యేక సంచికల్లో పదహారు పరిశోధన పత్రాలు ప్రచురింపబడిన డా॥ భారతి సంపాదకత్వంలో 'తెలంగాణ వీరనారి ఆరుట్ల కమలాదేవి', 'ఆత్మీయం', 'యలమంచిలి విజయ్‌కుమార్ రచనలు' అన్న గ్రంథాలు వెలువడ్డాయి.

అనేక సంస్థల నుండి పురస్కారాలు, సత్కారాలు పొందిన డా॥ భారతి తమ యాపత్ కుటుంబాన్ని డాక్టరేట్‌ల కుటుంబంగా తీర్చిదిద్దారు.

చంద్రుడిపై భారత్ అడుగులు మొదలయ్యాయి : ఇస్రో ట్వీట్

–దక్షిణ ధ్రువంపై భారత్ తొలి ఆదిపత్యం

బెంగళూర్ ఆగస్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);చంద్రునిపైకి ఇప్పటికే అమెరికా, యూఎస్ఎస్ఆర్, చైనా రోవర్లను పంపాయి. కానీ, వీటిలో ఏ దేశమూ దక్షిణ ధ్రవ ప్రాంతంలో దిగలేదు.



మొట్టమొదటిసారి భారతదేశమే ఆ ఘనత సొంతం చేసుకొన్నది. మొత్తంగా చంద్రుడిపై అంతరిక్ష పరిశోధన మాడ్యూల్‌ను సురక్షితంగా దింపిన నాలుగో దేశంగా అవతరించింది. దీంతో దేశం సంబరాల్లో మునిగిపోయింది. అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ చరిత్ర సృష్టించింది. రోదసిలో ఇప్పటివరకు ఏ దేశమూ అందుకోలేకపోయిన లక్ష్యాన్ని ఇస్రో విజయవంతంగా చేరుకుంది. అత్యంత సంక్లిష్టమైన చంద్రుడి దక్షిణ ధ్రువం పై విక్రమ్ ల్యాండర్ ను దించింది. జాబిల్లిపై విక్రమ్ ల్యాండ్ అయిన కొన్ని గంటల తర్వాత దాని లోపలి నుంచి ప్రజ్ఞాన్ రోవర్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఉదయం ఓ ట్వీట్ చేసింది. 'చంద్రుడి కోసం చంద్రయాన–3 రోవర్ భారత్‌లో తయారైంది. ఇప్పుడు అది ల్యాండర్ నుంచి బయటకు వచ్చింది. దీంతో భారత్ చంద్రుడిపై తన నడకను ప్రారంభించింది' అని ఇస్రో తన ట్వీట్‌లో పేర్కొంది. చంద్రుడి గుట్టు విప్పడంలో ప్రజ్ఞాన్ రోవర్ ముఖ్య పాత్ర పోషించనుంది. సెకనుకు ఒక్కో సెం.మీ వేగంతో ఇది ల్యాండర్ ర్యాంపు ద్వారా వడివడిగా బయటకు వచ్చింది.

దక్షిణ ధ్రువం ప్రాంతంపై తొలి అడుగు

చంద్రునిపైకి ఇప్పటికే అమెరికా, యూఎస్ఎస్ఆర్, చైనా రోవర్లను పంపాయి. కానీ, వీటిలో ఏ దేశమూ దక్షిణ ధ్రవ ప్రాంతంలో దిగలేదు. మొట్టమొదటిసారి భారతదేశమే ఆ ఘనత సొంతం చేసుకొన్నది. మొత్తంగా చంద్రుడిపై అంతరిక్ష పరిశోధన మాడ్యూల్‌ను సురక్షితంగా దింపిన నాలుగో దేశంగా అవతరించింది. దీంతో దేశం సంబరాల్లో మునిగిపోయింది.

విమాన ప్రమాదంలో రష్యా తిరుగుబాటు నేత ప్రిగోజిన్‌తో పాటు మరో 9 మంది మృతి

న్యూ డిల్లీ ఆగస్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రష్యా తిరుగుబాటు నేత ప్రిగోజిన్ విమాన ప్రమాదంలో మరణించాడు. అయితే ఆ విమాన ఘటనకు చెందిన కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గింగిరాలు తిరుగుతూ ఆ విమానం నేలకూలింది. ఆ తర్వాత భారీ మంటలు వ్యాపించాయి. ఈ ఘటనకు చెందిన వీడియోలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో దర్శనం ఇస్తున్నాయి.మాస్కో: రష్యా ప్రైవేటు సైన్యం వాగ్నర్ మిలిటరీ కంపెనీకి చెందిన చీఫ్ ఎవజెనీ ప్రిగోజిన్పయాణిస్తున్న నేలకూలిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో ప్రిగోజిన్‌తో పాటు మరో 9 మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. రష్యాలోని తేవర్ ప్రాంతంలో ఆ విమానం కూలింది. మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్ ప్రయాణిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది.

మచ్చలేని స్వేతవర్ణ శాంతి కపోతం మదర్ థెరిసా

(26 ఆగష్టు 'మదర్ థెరిసా జన్మదినం' సందర్భంగా)

అల్బేనియన్ సంతతికి చెందిన మదర్ థెరిసా (అసలు పేరు ఆగ్నెస్ గోగ్జా బొజాక్జియ్) మసిడోనియాలో 26 ఆగష్టు 1910న జన్మించి, మరుసటి రోజున బాప్టిజమ్ పొందారు. 'దేవుడి బలమైన పిలుపు'ను 12 ఏటనే గమనించిన థెరిసా, మిషనరీ ఆశ్రమాన్ని గొడుగుగా చేసుకొని సేవలను చేస్తూనే ప్రేమను పంచడాన్ని జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. తన 18వ ఏటనే ఐరిష్‌కు చెందిన 'సిస్టర్స్ ఆఫ్ లొరెటో'లో చేరిన తరువాత కొన్ని మాసాలు 'నన్ (సన్యాసిని)'గా శిక్షణ పొందారు. అనంతరం 24 మే 1931న ఇండియాలోని కలకత్తాకు చేరి, 1931 – 48 మధ్య కాలంలో కలకత్తాలోని సేయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో బోధనలు చేశారు. 24 మే 1937న లొరెటో నన్‌లకు లభించే అరుదైన 'మదర్' టైటిల్‌ను పొంది 'మదర్ థెరిసా'గా పిలువబడ్డారు. 10 సెప్టెంబర్ 1946న 'అంతరాత్మ పిలుపు (కాల్ విత్‌ఇన్ కాల్)' మేరకు తన జీవితాన్ని సేవల వైపుకు మార్చుకోవడం మె?దలు పెట్టారు. కాన్వెంట్ బయట సంచరిస్తున్న పేదలను చూసి చలించిన థెరిసా తమ మిషనరీ పెద్దల నుంచి అనుమతి తీసుకొని నిరుపేదల సేవకు అంకితం అయ్యారు. ఎలాంటి ఆర్థిక సహాయం లేకుండానే మురికివాడల పిల్లలకు 'ఓపెన్ ఎయిర్ స్కూల్' ప్రారంభించారు. తన నిస్వార్థ సేవాగుణాన్ని గమనించిన కొందరు అభిమానులు ఆర్థిక చేయూత ఇవ్వడంతో తన సేవా సామ్రాజ్యాన్ని క్రమక్రమంగా విస్తరించడం ప్రారంభించారు.

అనాథ బాలల ఉద్ధరణ సేవా ఉద్యమం:

07 అక్టోబర్ 1950న 'ది మిషనరీస్ ఆఫ్ చారిటీ' కేంద్రాన్ని నెలకొల్పిన థెరిసా అనాథ బాలల ఉద్ధరణకు నడుం బిగించారు. 1965 నాటికి తన సేవాసంస్థ 'పోప్ పాల్–6' గుర్తింపుతో అంతర్జాతీయ సంస్థగా నిలుపగలిగారు. నాటి నుండి పలు దేశాల మిషనరీ సిస్టర్స్, బ్రదర్స్ సహకారంతో వివిధ దేశాల అభాగ్య అనాథలకు ప్రేమానురాగాలను పంచడం, 1984లో 'ప్రీస్ట్ శాఖ'ను స్థాపించడంతో అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించారు. థెరిసా నిర్మించిన 'సొసైటీ ఆఫ్ మిషనరీస్' ద్వారా యురోప్, రష్యా లాంటి దేశాలతో పాటు అనేక ప్రపంచ దేశాల్లో సేవలను విస్తరించారు. అనాథ నిరుపేదల సేవలతో పాటుగా ప్రకృతి వైపరీత్యాలు (వరదలు, మహమ్మారులు, కరువుకాటకాలు, శరనార్థులు) సంభవించినపుడు మానవీతను తట్టిలేపుతూ అద్వితీయ సేవలు అందించారు. వ్యసనపరులు, మద్యం బానిసలు, గృహాలు లేని వారు, ఏయిడ్స్, టిబి, క్షయ రోగులు లాంటి వర్గాలను చేరదీసి వ్యక్తిగతంగా సేవలు అందించారు.

మదర్ ఒడిలో నోబెల్ పులకించిన వేళ:

మదర్ థెరిసా సేవా విస్తృతిని గమనించిన అంతర్జాతీయ సమాజం నోబెల్ శాంతి బహుమతి (1979), పోప్ జాన్ శాంతి బహుమతి (1971), నెహ్రూ శాంతి బహుమతి (1969), పద్మశ్రీ (1962), బల్జన్ బహుమతి (1979), మెగసెసి అవార్డు (1962), టెంప్లేట్ అవార్డు (1962) లాంటివి అనేక అంతర్జాతీయ గుర్తింపులతో సన్మానించడం సర్వసాధారణం అయ్యింది. 20వ శతాబ్దపు ప్రపంచ అత్యుత్తమ మానవతామూర్తిగా మదర్ థెరిసా అనమాన్య సేవాసామ్రాజ్యానికి మహాసేవకురాలిగా కాలం ఉన్నంత వరకు మన మనో ఫలకాల్లో నిలిచే ఉంటారు. కాథలిక్ చర్చ్ మిషనరీ మదర్ థెరిసా పేదల, రోగుల పక్షపాతిగా 'సేయింట్ థెరిసా ఆఫ్ కలకత్తా'గా 4,000లకు పైగా చారిటీ మిషనరీల ద్వారా వేల మంది స్వచ్ఛంధ సేవకులతో 133 దేశాల్లో 610 ఫౌండేషన్లతో సేనలకు విస్తృత పరిచారు.

05 సెప్టెంబర్ 1997న తన 87వ ఏట తుది శ్వాస విడిచిన 'సేయింట్ థెరిసా ఆఫ్ కలకత్తా' విశ్వ సేవకురాలిగా, మానవీయతను పంచిన మహిళగా, ప్రేమను వితరణ చేసిన అమ్మగా, మచ్చలేని శ్వేతవర్ణ శాంతి కపోతంగా మనందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకోగలిగారు.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

వికలాంగులకు అన్నివేలల అందుబాటు హీల్ టాటా మనీ చారిటబుల్ ట్రస్ట్

హైదరాబాద్ ఆగష్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సికింద్రాబాద్ లోని సెకబాద్ పేమెన్‌క్యాప్ లో మానసిక వికలాంగులకు హీల్ టాటా మనీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కాకుమాను జ్యోతి ఆద్వర్యం లో స్వచ్ఛంద సంస్థ సభ్యులు బి.శ్రీనివాస రెడ్డి, పి.ఉషా రాణి ,పి.జగదీష్ కుమార్ ,జగదాంబ,కాకుమానుతారెడ్డి, .రాజు, ఎం.శ్రీలక్ష్మి కడప, సభ్యులందరూ బిస్కెట్లు చాక్లెట్లు పెన్సిల్ పుస్తకాలు పంపిణీ చేసారు.

అక్కడి మానసిక వికలాంగుల స్థితి గతులను తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా కాకుమాను జ్యోతి మాట్లాడుతూ వికలాంగులకు హీల్ టాటా మనీ చారిటబుల్ ట్రస్ట్ అన్నివేలల అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో గాంధీ చలన చిత్రాన్ని 17,128 మంది విద్యార్థినీ, విద్యార్థులు వీక్షించారు-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఆగష్టు 24:(నేటినిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు , విద్యాశాఖ , సమాచార పౌర సంబంధాలశాఖ , రవాణా శాఖ సమన్వయమతో జిల్లాలో గాంధీ సినిమా ఈ నెల 14 నుండి 24 వ తేదీ వరకు ప్రదర్శించబడింది తెలిపారు. మెదక్ జిల్లా లో ని మెదక్ పట్టణం సినీమాక్స్ , సాయి దత్త, భారతి, , శంకరం పేట్ (ం) లక్ష్మి, తూప్రాన్ వెంకటేశ్వర ,నర్సాపూర్ శ్రీ సాయి డీలక్స్ , శ్రీనివాస , 7 సినిమా థియేటర్ లలో విజయవంతంగా ప్రదర్శించ బడిందని తెలిపారు . బస్సులను ఏర్పాటు చేసి ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించి విద్యార్థులను స్కూళ్ల నుండి థియేటర్లకు, తిరిగి స్కూళ్లకు చేర్చడం జరిగిందని, సినిమా ప్రదర్శనలు అన్ని థియేటర్లలో ప్రశాంతంగా ప్రదర్శనలు జరిగాయని , ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1–30 గంటల వరకు గాంధీ చలన చిత్రాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థిని విద్యారులు తిలకించారని, సినిమా ప్రదర్శనలకు సంబంధించి థియేటర్లలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు .

భారస కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎ కృష్ణ (మిత్రకృష్ణ)

–ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్ ఆగష్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గ భారాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎ. కృష్ణ (మిత్రకృష్ణ) పేరు ఖరారైంది. ఈ మేరకు వారాస పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కార్వాన్ భారస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎక్కృష్ణ (మిత్రకృష్ణ) పేరును ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్వాన్ గుడిమల్కాపూర్ శిల్పాగ్ గాయత్రీనగర్ ప్రాంతానికి చెందిన ఎ.కృష్ణ దళిత సామాజిక వర్గానికి చెందినవారు. బీకాం, ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మిత్రకృష్ణ డిగ్రీ పూర్తి చేసిన వెంటనే రాజకీయాలపై మక్కువతో మొదట్లో ఎం.ఐ.ఎం పార్టీలో చేరి జియాగూడ కార్పొరేటర్ గా ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చవిచూశారు ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి 1906 నుంచి కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ గా దాదాపు పదిహేనేళ్లపాటు పనిచేశారు. తదనంతరం 2011లో కాంగ్రెస్ పార్టీ అభ్యరిగా జియాగూడ మున్సిపల్ డివిజన్ నుంచి బల్దియా ఎన్నికల్లో పోటీచేసి కార్పొరేటర్ గా గెలుపొందారు. 2014లో తెలంగాణ ఆవిర్భవిం చిన తర్వాత తెరాసగా ఆయన పార్టీలో చేరి 2016లో తెరాస పార్టీ అభ్యర్థిగా తిరిగి జియాగూడ డివిజన్ నుంచే గ్రేటర్ బల్దియా ఎన్నికల బరిలో నిలిచి మరోసారి కార్పొరేటర్గా గెలుపొందారు. కార్పొరేటర్ 'హయాంలోనే పురానాపూల్ చౌరస్తా నుంచి కార్వాన్ మొఘల్ కానాలా వరకూ దశాబ్దాలుగా పెండింగ్లో ఉంటూ వచ్చిన 1000 ఫీట్ల బైపాస్ రోడ్డు పూర్తికావడం విశేషం. జియాగూడ బల్దియా కాలనీలో 1974వ సంవత్సరంలో నిర్మిం చిన 560 మున్సిపల్ క్వార్టర్స్ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరి కొన్ని కూలిపోయి ఇద్దరు కాలనీ వాసులు మృత్యువాతప డటంతో సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని కూల్చివేసి వాటి స్థానంలో 810 డబుల్ బెరూమ్ ఇళ్లు నిర్మిం చేందుకు కృషిచేసిన ఘనత పొందారు. రెండున్నరేళ్ల క్రితం జరిగిన గ్రేటర్ బల్దియా ఎన్నికల్లో కూడా జియాగూడ నుంచే మరోసారి కార్పొరేటర్ పదవికి పోటీచేసిన మిత్రకృష్ణ తన ప్రత్యర్థి పార్టీ భాజపా అభ్యర్థి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. తాను ఓటమి ఎపాలైనా జియాగూడలో భారాస పార్టీ కార్యాలయాన్ని కొనసాగిస్తూ పార్టీని బలోపేతం చేయడంలో అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. మరో వైపు మిత్రా అసోసియేట్స్ సంస్థ పేరుపై పలు సా మాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుం డా మెరిట్ విద్యార్థులకు, ఉత్తమ క్రీడాకారులకు, సంఘసేవకులకు అంబేద్కర్ విద్యా వికాస్ అవార్డు లను అందజేస్తూ ప్రోత్సహి స్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తు తం ఏకుగా కార్వా న్ అసెంబ్లీ నియోజకవర్గ భారాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అధిష్టానం తన పేరును ఖరారు చేయడం పట్ల మిత్రకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ శ్రేణులు, అభిమా నులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయనకు అభినందనల్లో ముంచారు. ఈ సంద ర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతకు న్యాయం చేస్తానని, కార్వాన్ నియోజకవర్గంలోని సుమారు 98వేల దళితుల మద్దతుతో పాటు అన్ని వర్గాల ప్రజల మద్దతుతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలో గట్టిపోటీనిచ్చి కార్వాన్ ఎమ్మెల్యేగా గెలుపొంది గోల్కొండ కోటపై గులాబి జెండా ఎగురవేసి తీరుతానని ఈ సందర్భంగా మిత్రకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

గిడుగు రామ్మూర్తి జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం -విజయబాబు

విజయవాడ ఆగష్టు 24:తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు దివంగత గిడుగు వెంకట రామమూర్తి 160 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురానున్నామని, అమ్మ బాష కమ్మదనాన్ని భావితరాలకు అందించాలన్నదే లక్ష్యమని రాష్ట్ర తెలుగు అధికార బాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు తెలిపారు. గిడుగు రామమూర్తి శతజయంతి ఉత్సవాల నిర్వహణపై తెలుగు అధికార బాషా సంఘం చైర్మన్ పి. విజయబాబు నగరంలోని కలెక్టరేట్ నందు గల పింగళి వెంకయ్య సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు తో కలిసి బుధవారం మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు.

మీడియా ప్రతినిధులతో విజయ బాబు మాట్లాడుతూ నేటి నుండి 29వ తేదీ వరకు వారం రోజులపాటు గిడుగు రామ్మూర్తి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రంలో ద్విభాషా విధానాన్ని ప్రోత్సహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో పిల్లల భవిష్యత్తు అవసరాల కోసం ఆంగ్ల భాషను ప్రోత్సహిస్తూనే నిత్య జీవితంలోను, పాలనా వ్యవహారాల్లోనూ తెలుగు భాషను ప్రోత్సహించడానికి గతంలో ఎన్నడూ లేని విధంగా వారం రోజుల పాటు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలతో పాటు గుంటూరు, విజయవాడ కేంద్రాల్లో రాష్ట్ర స్థాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇందులో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు, రాష్ట్ర సచివాలయంలోని ఉద్యోగులకు కథలు, కవితలు, అంత్యాక్షరీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా సాహితీ స్రష్టలను, భాషా సేవకులను, భాషా వారసత్వ పరిపుష్టతకు పాటుపడిన వారిని ఘనంగా సముచిత స్థాయిలో సత్కరించడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు మాట్లాడుతూ తెలుగు వాడుక బాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో ఘనంగా అధికార బాషా దినోత్సవాన్ని నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక మాధ్యమిక ఉన్నత విద్యా సంస్థల్లో గిడుగు రామ్మూర్తి రచనలకు సంబంధించి చర్చా కార్యక్రమాలు వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నామన్నారు. జిజ్ఞాస ఫౌండేషన్ సహకారంతో 26వ తేదీన చందమామ కథలు, తెలుగు సామెతలు, జానపద గీతాలు, తెలుగు సాహితీ (క్విజ్) పోటీలను నిర్వహించనున్నామన్నారు. 27వ తేదీ చిత్రలేఖనం, తెలుగు నవలా నాయకుల సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు, పోతన భాగవతం, నన్నయ మహాభారత పద్యాల పోటీలు, త్యాగరాజు, అన్నమయ్య కీర్తనల పోటీలను నిర్వహిస్తామన్నారు. నగరంలోని షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్స్ లలో తెలుగు బాషా మహోత్సవాలపై ప్రజలను చైతన్యవంతం చేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడీ మహిళలు, ఆశా కార్యకర్తలతో 29వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి తుమ్మలపల్లి కళా క్షేత్రం వరకూ ర్యాలీని నిర్వహిస్తామన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయడంతో పాటు తెలుగు భాషకు విశేష సేవలు అందించిన సాహిత్యవేత్తలు, రచయితలు, కవులను ఘనంగా సత్కరించడం జరుగుతుందని కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో అధికార బాషా సంఘం సభ్యులు జి. రామచంద్రా రెడ్డి, డిఆర్ఓ కె. మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎరువుల లభ్యత, వినియోగంపై రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలతో సమీక్షించిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, ఆగష్టు 24:దేశంలో ఎరువుల లభ్యత, వినియోగంపై కేంద్ర రసాయనాలు మరియు ఎరువులు, ఆరోగ్యం ,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈరోజు ఇక్కడ రాష్ట్ర వ్యవసాయ మంత్రులతో సమీక్షించారు. నానో యూరియా, నానో డీఏపీ పురోగతి, క్షేత్రస్థాయిలో ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఇందుకు సంబంధించి రాష్ట్రాలు అమలు చేస్తున్న చర్యలను సమావేశంలో మంత్రి సమీక్షించారు.

లప్రస్తుతం దేశంలో రైతుల అవసరాలకు సరిపడా 150 లక్షల ఎంటీ కు మించి ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ మాండవీయ తెలియజేశారు. కొనసాగుతున్న ఖరీఫ్ సీజన్‌ను మాత్రమే కాకుండా రాబోయే రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు సరఫరా చేయడానికి నిల్వలు సరిపోతాయని మంత్రి వివరించారు.

లభూసారాన్ని కాపాడేందుకు రసాయనిక ఎరువుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించడానికి చర్యలు అమలు చేయాలని డాక్టర్ మాండవ్య రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం . ప్రధానమంత్రి ప్రాణం పథకం కింద చర్యలు ప్రారంభించిందని ఆయన తెలిపారు. పుడమిని రక్షించడానికి ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు దశల వారీగా సల్ఫర్ కోటెడ్ యూరియా (యూరియా గోల్డ్), నానో యూరియా, నానో డిఎపి మొదలైన వాటిని ప్రవేశ పెట్టేందుకు కేంద్రం ప్రణాళిక రూపొందించిందని డాక్టర్ మాండవీయ తెలిపారు. కేంద్రం అమలు చేస్తున్న చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు హామీ ఇచ్చాయి.

లప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల పనితీరును సమావేశంలో సమీక్షించారు. రైతుల అన్ని అవసరాలను ఒకే చోట తీర్చడం లక్ష్యంగా ఈ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పీఎంకేఎస్‌కేలను క్రమం తప్పకుండా సందర్శించి రైతులకు అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయం కోసం సరఫరా చేస్తున్న వ్యవసాయ గ్రేడ్ యూరియాను వ్యవసాయేతర ప్రయోజనాల కోసం వినియోగించకుండా చూసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ యూరియా మళ్లింపును తగ్గించాలని, అక్రమ వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర వ్యవసాయ శాఖల ఫ్లయింగ్ స్క్వాడ్ సంయుక్త తనిఖీల ఆధారంగా అక్రమంగా యూరియా వినియోగిస్తున్న 45 యూనిట్ల పై కేసులు నమోదు అయ్యాయని మంత్రి తెలిపారు. 32 మిక్చర్ యూనిట్ల లైసెన్స్‌లను రద్దు చేసి, 79 మిక్స్‌డ్ యూనిట్ల అనుమతి రద్దు చేశామని మంత్రి వివరించారు. నిత్యావసర వస్తువుల చట్టం,బ్లాక్ మార్కెటింగ్ నిరోధక చట్టం కింద కఠిన చర్యలు అమలు చేస్తున్నామన్నారు. యూరియా అక్రమ వినియోగదారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. . అటువంటి నేరస్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కూడా జీరో టాలరెన్స్ అనే భావనను ప్రతిధ్వనించింది.

ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి, రసాయన ఎరువుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించడానికి అవసరమైన అన్ని చర్యలు అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇటీవల ప్రారంభించిన ప్రధానమంత్రి ప్రాణం పథకం, యూరియా గోల్డ్, నానో యూరియా, నానో డిఎపి వంటి కార్యక్రమాలను రైతులకు ప్రయోజనం కలిగే విధంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

కేసీఆర్ సారథ్యంలో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ

–రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మెదక్ ఆగష్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం మెదక్ కొత్త సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె అధికారులు, ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగం లో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు.దేశంలో అత్యధిక వేతనాలు పొందుతున్నది తెలంగాణ నే నని, ప్రభుత్వం ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా నిలిచిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలకు గాను 23 జిల్లాలో కొత్త సమీకృత కలెక్టరేట్ భవనాలు ప్రారంభించుకున్నామని, మెదక్‌తో 24వ జిల్లా అని పేర్కొన్నారు. కొత్తగా నిర్మించిన భవనంలో అన్ని సేవలు ఒకే చోట లభిస్తాయని వెల్లడించారు.మెదక్ జిల్లాలో నాలుగు సంవత్సరాలు వివిధ హోదాల్లో పనిచేశానని గుర్తు చేశారు. –ల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని

ప్రలోభాల బానిసత్వం లొంగకుండా బీసీలు రాజ్యాధికారం వైపు పయనించాలి

–జోగులాంబ గద్వాల జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు తట్టే మహేష్ పిలుపు

అలంపూర్ ఆగస్టు 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్ల కేటాయింపు జరగలేదు. కారణం బీసీల ఐకమత్య లోపం, వాళ్లు చూపించే ప్రలోభాల బానిసత్వం కాబట్టి వీటికి లొంగకుండా బీసీలు రాజ్యాధికారం వైపు పయనించే విధంగా ఒకటై ముందడుగు వేయాలని బీసీ సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు తట్టె మహేష్ బీసీ సామాజిక వర్గానికి పిలుపు నిచ్చారు.అయిజ మండల కేంద్రంలో బిసి సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు తట్టె మహేష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ స్థానాల జాబితాలో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు శాతం ఉండే రెడ్లకు 39 సీట్లు, 0.5 శాతం ఉండే వెలమలకు 9 సీట్లు కేటాయిం చారు. కానీ 60% పైగా ఉన్న బీసీలకు కేవ లం 23 సీట్లు మాత్రమే ఇచ్చారు. కాబట్టి బీసీలు కలిసి ఐకమత్యంతో పోరాడితే ప్రధాన రాజకీయ పార్టీలు దిగివచ్చి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయింపు చేస్తారు. లేదంటే తాత్కాలిక సంక్షేమ పథకాలకే పరిమితం చేసి బీసీలను ఓటు బ్యాం కుగానే చూసి జెండాలు మోసే కార్యక ర్తలుగానే చరిత్రలో మిగిలిపో తారని తెలిపారు. కాబట్టి అందరు ఐకమత్య ంతో కలిసి మేమెంత జనాభా ఉన్నామో మాకు అన్ని సీట్లు ఇవ్వాలని, ఓట్లు మనమే సీట్లు మనవే అనే నినాదంతో ముందుకు సాగుతూ పోరాడాలని విజ్ఞప్తి చేశారు. 2023 లో సామాజిక వర్గాల వారిగా టికెట్ల కేటాయింపు చూసుకుంటే 116 మందితో తొలి జాబితా తీసుకుంటే రెడ్డి జనాభా 5శాతం ఉండగా వారికి 39 సీట్లు, బీసీలలో 136 కులాలు, 60 శాతం జనాభా ఉన్న వారికి 23 సీట్లు, ఎస్సీలు 17 శాతం జనాభా ఉండగా 18 సీట్లు, ఎస్టి లు 10 శాతం ఉండగా 9సీట్లు, వెలమ లు 0.5 శాతం ఉండగా 9 సీట్లు, కమ్మ 1శాతం ఉండగా 6, ముస్లింలు 12 శాతం ఉండగా 9 సీట్లు, బ్రాహ్మణ 1శాతం జనాభా ఉండగా 2 సీట్లు, వైశ్య 1 శాతం జనాభా ఉండగా 1 సీటు కేటాయించారు. ఇప్పుడు ప్రస్తుతానికి ప్రకటించిన జాబితాలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్ల కేటాయింపు జరగలేదు. కారణం బీసీల ఐకమత్య లోపం, వాళ్లు చూపించే ప్రలోభాల బానిసత్వం కాబట్టి వీటికి లొంగకుండా బీసీలు రాజ్యాధికారం వైపు పయనించే విధంగా ఒకటై ముందడుగు వేయాలని బీసీ సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు తట్టె మహేష్ బీసీ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

VISWAPUTRIKA GHAZAL FOUNDATION
ANNIVERSARY FUNCTION
On 27.08.2023 Sunday @ 6.00 pm
Venue : Doddi Komurayya Hall, Sundarayya Vignana Kendram, Baglingampally, Hyderabad.
Viswaputrika
Dr. P. Vijayalakshmi Pandit
Chairman V.G.F
Eminent Poet, Writer, Scholar
Professor (Rtd) Dr. B.R.A.O.U
Chief Guest
Padmasri
Kolakaluri Enock
Farmer V.C (S.K.U)
Preceded by
Sabha Samrat, Kalaratna
Dr. Bikki Krishna
Eminent Poet,
Critic Secretary V.G.F.
Hon'ble Guest
Kalaratna, 'Maestro'
Dr. Ghazal Srinivas
World Famous ghazal singer & writer.
Special Guest
Tummalapalli
Ramasatyanarayana
Cine Mini Movie Moghal
100 Films producer
Special Guests
Dr. Naleswaram Sankar
President Telangana Rachayithala Sangam
Dr. Jeldi Vidhyad

బిసిలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి : వై.నాగేశ్వరావు

రాజమండ్రి ఆగష్టు 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్) ;బిసిలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ కన్వినర్ వై.నాగేశ్వరావు పిలుపునిచ్చారు. అలాగే మహిళల కక్కుల పరిరక్షణ కోసం ముక్యంగా మహిళా బిల్లు కోసం పోరాదలన్నారు. నాగేశ్వరావు నేడు రాజమండ్రి వచ్చిన సందర్భంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అంకం. గోపి గారు, సుశీల మార్గాని. మారుకుర్తి. రవి గారు, రాజనాల. సత్తి బాబు గారు పాల్గొన్నారు.

అవగాహన రాహిత్యంతో కాంగ్రెస్ నేతలు ఆరోపణలు

-ముచ్చటగా మూడోసారి కేసీఆర్ అధికారంలోకి రావాలని స్వామివారిని కోరుకున్న

-మాజీ మ్మంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

యాదగిరి గుట్ట ఆగష్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎన్నికలకు మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించడం సాహసోపేత నిర్ణయమని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిత్వ త్వాన్ని సీఎం కేసీఆర్ ఖరారు చేసిన నేపథ్యంలో బుధవారం తెల్లవారు జామున ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ అధికారంలోకి రావాలని స్వామివారిని కోరానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని.. దీనికోసం అందరి సహకారం తీసుకుంటానని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండమైన ప్రగతి సాధించిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వమే అనుసరించే విధంగా రాష్ట్ర పథకాలు ఉన్నాయని ఆయన కొనియాడారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించే ప్రభుత్వాలు దేశంలో ఎక్కడా లేవని ఆయన అభిప్రాయ పడ్డారు. దేశానికే ఆదర్శంగా కల్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్తు అమలవుతున్నాయని తెలిపారు. 44 లక్షల మందికి రూ.2,116 చొప్పున ఆసరా పింఛన్లు ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ఒక్కటే అని ఆయన పేర్కొన్నారు. ఈస్థాయిలో పింఛన్లు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో కాంగ్రెస్, బీజేపీలు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. అవగాహనరాహిత్యంతో కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

రహదారుల విస్తరణ అభివృద్ధికి ప్రాధాన్యత

-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం ఆగస్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రహదారుల విస్తరణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.బుదవారం ఖమ్మం రూ. 700 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం ఇల్లందు రోడ్డు కి.మీ. 6/9-8/2 వరకు నాలుగు లైన్లుగా అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్ పనులకు రఘునాథపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో రఘునాథపాలెం మండలం అర్బన్ మండలం కింద ఉండేదని, ఆ గ్రామంలో అడుగు పెడితే బురదగా ఉండేదని అన్నారు. తాను పట్టుపట్టి, అర్బన్ మండలంగా ఉన్న రఘునాథపాలెం ను క్రొత్త మండలంగా ఏర్పాటు చేసామన్నారు. గత 9 ఏళ్లలో ఈ మండలం పై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు ఆయన అన్నారు. రఘునాథపాలెం మండలంలో రోడ్ల కోసం నిధులు తీసుకొని వచ్చినట్లు ఆయన తెలిపారు. తనకు వచ్చిన నిధులల్లో సింహభాగం రఘునాథపాలెం మండలంకే కేటాయించినట్లు మంత్రి అన్నారు. మండలంలో ఉన్న అనేక గ్రామాల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీలు నిర్మాణం చేసామన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో డొంక రోడ్ల కోసం రూ. 2 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇటీవలే మళ్ళీ రూ.2.30 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. రూ.13.60 కోట్లతో తండాలకు కనెక్టివిటీ కోసం అరు రోడ్లు మంజూరు చేశామన్నారు. గిరిజనులకు రాజ్యాధికారం కట్టబెట్టేందుకు అనేక మండలంలో అనేక తాండలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసామన్నారు. కొత్త మండలం ఐనా సరే అభివృద్ధిలో ముందు ఉండాలని తహసీల్దార్, పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి, నూతన భవనాలు నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణతో రఘునాథపాలెం ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. మండల అభివృద్ధితో రైతులు కోటిశ్వరులు అయ్యారని మంత్రి తెలిపారు. కార్పొరేషన్ ఉన్న హంగులు అన్ని రఘునాథపాలెం మండలంలో ఉండే విధంగా పనులు చేసినట్లు ఆయన అన్నారు. రైతు రుణాలు మాఫీ చేసినట్లు, రైతులకు రూ. 75 వేల కోట్ల రైతుబంధు ఇచ్చి పెట్టుబడి సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. గృహలక్ష్మి కింద పేదలకు ఇంటి స్థలం ఉంటే రూ.3 లక్షలు ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్ అండ్ బి ఎస్ఇ లక్ష్మణ్, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం బలవర్ధకతపై ఒక రోజు జాతీయ సెమినార్

న్యూఢిల్లీ, ఆగష్టు 24:ఆహార మరియు ప్రజాపంపిణీ శాఖ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ, ఈరోజు ఇక్కడ బియ్యం బలవర్ధకతపై ఒకరోజు జాతీయ సెమినార్‌ను నిర్వహించింది.

సెమినార్‌లో డి ఎఫ్ పీ డి కార్యదర్శి శ్రీ సంజీవ్ చోప్రా ప్రసంగిస్తూ, "దేశంలోని అన్ని బియ్యం వినియోగిస్తున్న జిల్లాల్లో 100% బలవర్ధక బియ్యం పంపిణీ లక్ష్యాన్ని సాధించడానికి మేము సరైన దిశలోలో ఉన్నాము" అని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆహార భద్రతా పథకాల ద్వారా బలవర్ధకమైన బియ్యం పంపిణీ ద్వారా దేశం యొక్క పోషకాహార భద్రతను నిర్ధారించడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ సెమినార్ బహుళ భాగస్వామ్య చర్చలకు వేదికగా పనిచేసింది, ఇక్కడ ప్రభుత్వ వాటాదారులతో పాటు సంస్థలు మరియు విద్యాసంస్థలకు చెందిన సాంకేతిక నిపుణులు నిర్ధారణ, వినియోగం యొక్క భద్రత, కార్యాచరణ సవాళ్లు మరియు నాణ్యతా హామీ మరియు నాణ్యత నియంత్రణ వంటి బియ్యం బలవర్ధకత కార్యక్రమంలోని వివిధ అంశాలపై అర్థవంతమైన అంతర్దృష్టులను అందించారు. రాష్ట్రాల ప్రస్తుత సవాళ్లు మరియు ప్రశ్నలను నిపుణుల బృందం పరిష్కరించింది మరియు రాబోయే సంవత్సరానికి సంబంధించిన ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడానికి చర్చలు జరిగాయి.

సెమినార్‌ను నాలుగు సాంకేతిక సెషన్‌లుగా విభజించారు, ప్రతి ఒక్కటి బియ్యం బలవర్ధకత ముఖ్య అంశాలపై దృష్టి సారించి ముందస్తు కార్యవర్గ సమావేశాలలో జరిగిన చర్చలపై చర్చిస్తుంది. ఈ సెషన్లలో మొదటిది సాధారణ జనాభాతో పాటు హిమోగ్లోబినోపతి మరియు ఎస్ సీ డీ ఉన్న వ్యక్తుల కోసం బలవర్ధకమైన బియ్యం వినియోగం యొక్క భద్రతకు సంబంధించిన ఆందోళనలపై ఉద్ఘాటించింది. డాక్టర్ రీనా దాస్, హేమటాలజీ విభాగం, పీ జీ ఐ ఎం ఈ ఆర్, చండీగఢ్, బలవర్ధక బియ్యం వినియోగం సురక్షితమని ప్యానెల్ తరపున సిఫార్సు చేసింది మరియు దాని వినియోగం నుండి విషపూరితం గురించి ప్రబలంగా ఉన్న అపోహలను పరిష్కరించింది. బెంగుళూరులోని సెయింట్ జాన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రశాంత్ టి. నేతృత్వంలోని రెండవ సెషన్ బలవర్ధక బియ్యం జాతీయ మరియు అంతర్జాతీయ అనుభవాల నుండి సాక్ష్యఆధారిత అంతర్దృష్టులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. రక్తహీనత తగ్గింపులో ఇనుము బలవర్ధకత యొక్క ప్రభావాన్ని ఎత్తి చూపిన అనేక అధ్యయనాలను అతను పంచుకున్నాడు. మూడవ టెక్నికల్ సెషన్‌లో, ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ, ఎఫ్ సి ఐ, బీ ఐ ఎస్, డబ్ల్యు ఎఫ్ పీ మైక్రోసేవ్ మరియు ఐ ఐ టీ ఖరగ్‌పూర్ వంటి సంస్థల నిపుణుల బృందం జాతీయ స్థాయిలో మరియు క్షేత్ర స్థాయి లో పని చేస్తూ, కార్యాచరణను పరిష్కరించడానికి వ్యూహాలను అన్వేషించడానికి చర్చలో నిమగ్నమై ఉంది. పంపిణీ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి సవాళ్లు, రోజు చర్చలను ముగిస్తూ, ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ జాయింట్ డైరెక్టర్ డాక్టర్. బాలసుబ్రమణ్యం నేతృత్వంలోని చివరి సాంకేతిక సెషన్ నాణ్యతా అంశాలు మరియు పంపిణీ చేయబడుతున్న బలవర్ధకమైన బియ్యం నాణ్యతను మెరుగుపరచడానికి అనుసరించే సిఫార్సు వ్యూహాలపై అంతర్దృష్టిని అందించడంపై దృష్టి సారించింది.

సెమినార్ లబ్ధిదారుల స్థాయిలో అవగాహన కల్పించడం కోసం డిపార్ట్‌మెంట్ అభివృద్ధి చేసిన జాతీయ ఐ ఈ సి ప్రచారాన్ని ప్రారంభించింది మరియు బియ్యం బలవర్ధకానికి సంబంధించిన అన్ని మార్గదర్శకాలు, నోటిఫికేషన్‌లు మరియు ఆర్డర్‌లకు సమాచార దర్శిని గా పని చేసే ఒక మార్గదర్శక హ్యాండ్‌బుక్‌ను విడుదల చేసింది.

ఈ కార్యక్రమంలో సాంకేతిక నిపుణులు, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, పరిశోధనా సంస్థలు మరియు అంతర్జాతీయ సంస్థల నాయకులు, ఆహార భద్రత పథకాలలో సార్వత్రికమైన బలవర్ధకమైన బియ్యం సరఫరాపై అవగాహనను ఏర్పరచు కోవడానికి సుసంపన్నమైన సంభాషణను ప్రోత్సహించారు.దేశంలోని ఆహార మరియు పోషకాహార భద్రతా పర్యావరణ వ్యవస్థ యొక్క పరివర్తనను సాధించడానికి సవాళ్లు మరియు అవకాశాలపై సంయుక్తంగా ప్రతిబింబించే సెమినార్‌లో రంగం లోని సాంకేతిక నిపుణులు మరియు అభివృద్ధి భాగస్వాములతో పాటు దేశవ్యాప్తంగా రాష్ట్రాలు/యుటిలకు చెందిన ఆహార కార్యదర్శులు పాల్గొన్నారు.

తుపాకీ మిస్‌ఫైర్ కావడంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

హైదరాబాద్ ఆగష్టు 24(ఎక్స్ ప్రెస్ న్యూ స్);హైదరాబాద్ పాతబస్తీలో విషాదం చోటు చేసుకుంది. హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో తుపాకీ మిస్‌ఫైర్ కావడంతో హెడ్ కానిస్టేబుల్ మృతిచెందాడు.వివరాల్లోకి వెళ్తే.. నల్లగొండ జిల్లాకు చెందిన భూపతి శ్రీకాంత్ (30) పాతబస్తీ హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం రాత్రి యథావిధిగా డ్యూటీ ముగించుకున్న శ్రీకాంత్ భూపతి నిద్రిస్తున్న క్రమంలో గన్ మిస్‌ఫైర్ అయ్యింది. చెవిలోకి బుల్లెట్ దూసుకెళ్లడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతన్ని హుటాహుటిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ భూపతి బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచాడు.

ప్రజలపై మమకారం చూపడమే అధికారం - జగన్

అమరావతి, ఆగష్టు 24:అధికారమంటే అజమాయిషీ కాదు, ప్రజల పట్ల మమకారం చూపడమని ఏపీ సీఎం వైఎస్ జగన్ చెప్పారు.ఏదైనా కారణంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని వారికి సంక్షేమ లబ్ధి చేకూర్చనున్నట్టుగా సీ చెప్పారు. ఈ మేరకు గురువారంనాడు 2లక్షల62వేల మంది కొత్త లబ్దిదారుల ఖాతాల్లో ఏపీ సీఎం వైఎస్ జగన్ నగదును జమ చేశారు . ఈ సందర్భంగా లబ్దిదారులనుద్దేశించి సీఎం జగన్ వర్చువల్ గా ప్రసంగించారు. కొత్తగా లబ్దిదారులుగా ఎంపిక చేసిన వారి ఖాతాల్లో రూ. 216.34 కోట్లు జమ చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు.కులం, మతం, ప్రాంతం, పార్టీ అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.కొత్త పెన్షన్, బియ్యం, ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తున్నట్టుగా సీఎం జగన్ వివరించారు. కొత్తగా నమోదైన లబ్దిదారుల సంఖ్యతో రాష్ట్రంలో పెన్షన్ల సంఖ్య 64 లక్షల 27 వేలకు చేరిందని సీఎం జగన్ చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వంలో వెయ్యి రూపాయాలుగా ఉన్న పెన్షన్ ను రూ. 2750కి పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జగనన్న చేదోడు ద్వారా 43, 131 మందికి సహాయం చేసినట్టుగా ఆయన చెప్పారు. 2,312 మందికి రేషన్ కార్డులు, 12,069 మందికి ఇళ్ల పట్టాలు , 1, 49,875 మందికి పెన్షన్లు, 4,327 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు అందిస్తున్నామని సీఎం జగన్ చెప్పారు.

ఎల్ బి నగర్ ఎంఎల్ఏ సుదీర్ రెడ్డికి పలు మహిళా సంఘాల అభినందనలు

హైదరాబాద్ ఆగష్టు 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎల్ బి నగర్ నియోజకవర్గం శాసన సభ్యునిగా దేవిరెడ్డి సుదీర్ రెడ్డి తిరిగి నియమితులైన సందర్భంగా పలు మహిళా సంఘాలకు చెందిన మహిళా నేతలు సుదీర్ రెడ్డి నివాసానికి కి వెళ్లి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బిసి ఐక్యవేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఏ.పుష్పాలత మాట్లాడుతూ ఎల్ బి నగర్ నియోజకవర్గం లో తిరిగి సుదీర్ రెడ్డి గెలుపొంది బిఆర్ఎస్ జండాను ఎగురవేయగలరన్న ఆశాబావాన్ని వ్యక్తం చేసారు. సుదీర్ రెడ్డి విజయాయం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. అలాగే సుదీర్ రెడ్డి సతీమణి కమలా రెడ్డి ని కలిసి అభినందనలు తెలిపారు. సుదీర్ రెడ్డిని కలిసిన వారిలో రాజితా రెడ్డి ,సరోజా తదితలు పాల్గొన్నారు.

కార్వార్ నావికాదళ స్థావరంలో 600 ఫ్లాట్లను ప్రారంభించిన చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్

న్యూఢిల్లీ, ఆగష్టు 24:చీఫ్ ఆఫ్ ది నావల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్. హరికుమార్ 21 ఆగస్టు 2023న కార్వార్ నావికాదళ స్థావరాన్ని సందర్శించారు. తన పర్యటనలో భాగంగా, అమధల్లీ, ఆర్గా నావికాదళ స్థావరాలలో నిర్మించిన 600 ఫ్లాట్లను పెద్ద సంఖ్యలో హాజరైన నావికాదళ సిబ్బంది, రక్షణ సిబ్బంది, సాధారణ పౌరుల సమక్షంలో ప్రారంభించారు.

ఈ 10 రెసిడెన్షియల్ టవర్లకు ఐజిబిసి గోల్డ్ రేటింగ్ కు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలు, మెరుగుపరిచిన ఇంటీరియర్లు, తోటలు, బహిర్గత సేవలను కల్పించనున్నారు. ఈ మౌలికసదుపాయాల అభివృద్ధి అంతా ప్రాజెక్టు సీబర్డ్ ఫేజ్ ఎఎ ఎలో భాగంగా జరుగుతున్నవి. దాదాపు 10,000మంది రక్షణ దళాల, పౌర సిబ్బంది కుటుంబాలను కలిగి ఉండనున్నాయి.

కొనసాగుతున్న నిర్మాణం అనేక ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించింది. ఈ ప్రాజెక్ట్ భారత ప్రభుత్వ ఆత్మ నిర్భర్ భారత్ చొరవకు అనుగుణంగా ఉంటూ 90% సామాగ్రిని సేకరిస్తున్నారు. అధిక నాణ్యత కలిగిన రక్షణ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాజెక్ట్ సీబర్డ్ చేస్తున్న కృషిని సిఎన్ఎస్ ప్రశంసిస్తూ, మిగిలిన సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో

4వ కార్యక్రమం

గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం సందర్భంగా

తెలుగుభాషా పురస్కారాలు ప్రదానం

సభాధ్యక్షులు: శ్రీ సోమేపల్లి వెంకట సుబ్బయ్య గారు
అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

ముఖ్య అతిథి: డా॥ పాపినేని శివశంకర్ గారు
ప్రముఖ కవి, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

ప్రధాన వక్త: శ్రీ భూసురపల్లి వెంకటేశ్వర్లు గారు
ప్రముఖ కవి

గౌరవ అతిథి: శ్రీ చబిపోతు మస్తానయ్య గారు
అధ్యక్షులు, దేవస్థాన కమిటి

పురస్కార గ్రహీతలు: శ్రీ షేక్ అబ్దుల్ హకీం జానీ గారు
శతావధాన వ్యాసకర్త, బర్మనిస్ట్

శ్రీ చెల్లంకొండ నాగేశ్వరరావు గారు
ప్రముఖ బాలసాహితీవేత్త

కార్యక్రమ నిర్వహణ: డా॥ వెలుపోలు నాగరాజ్యలక్ష్మి గారు
ప్రముఖ రచయిత్రి

తేది: 29 ఆగస్టు 2023 మంగళవారం సాయంత్రం 6 గంటలకు

వేదిక: అన్నమయ్య వేదిక, శ్రీ వేంకటేశ్వర దేవస్థాన ప్రాంగణం, బృందావన్ గార్డెన్స్, రివ లైను, గుంటూరు

భాషాభిమానులందరికీ ఇదే మా ఆహ్వానం

ఎస్.ఎమ్.సుభాని, కార్యదర్శి | నానా, కోశాధికారి | చలపాక ప్రకాష్, ప్రధాన కార్యదర్శి

స్థిరమైన వృద్ధితో లాభాల పరంపరను కొనసాగిస్తున్న ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్

న్యూఢిల్లీ, ఆగష్టు 24:బ్యాంకింగ్ సేవల రంగంలో పరివర్తనాత్మక మైలురాయిని సృష్టిస్తూ, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి) తన లాభాల పరంపరను కొనసాగిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది, స్థిరమైన ఆర్థిక చేరిక మరియు పౌర సాధికారత కోసం దాని స్థిరమైన అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది. గత ఆర్థిక సంవత్సరం తొలి లాభాల ప్రయాణాన్ని జరుపుకుంటూ, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం ముగింపుతో విజయవంతమైన లాభాలను కొనసాగిస్తూ ఐపిపిబి డిజిటల్ ఇండియా చొరవను నడపడానికి మనస్ఫూర్తిగా కట్టుబడి ఉంది.

ఐపిపిబి స్థాపించబడినప్పటి నుండి, దేశవ్యాప్తంగా మిలియన్ల మంది కుటుంబాలకు డోర్‌స్టెప్ బ్యాంకింగ్ సేవలను విస్తరించాలనే కలను ప్రేరేపించబడింది. ఈ ప్రయాణం 2017 సంవత్సరంలో రాంచీ, జార్ఖండ్ మరియు రాయ్‌పూర్, ఛత్తీస్‌గఢ్‌లలో ప్రారంభించబడిన పైలట్ బ్రాంచ్‌లతో ప్రారంభమైంది మరియు చివరి మైలులో ఆధిపత్య బ్యాంకింగ్ సర్వీస్ ప్రొవైడర్‌గా మార్చడానికి చాలా తక్కువ వ్యవధిలో అపూర్వమైన విజయాన్ని సాధించింది.

2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 20.16 కోట్లు కార్యాచరణ లాభాన్ని సృష్టించే అసాధారణ సాఫల్యాన్ని పంచుకోవడం ఐపిపిబికి ఆనందంగా ఉంది. బ్యాంక్ అద్భుత మైన పురోగతితో ఒక సంవత్సరంలో ముగిసింది. మొత్తం ఆదాయంలో 66.12 శాతం వృద్ధి కనిపించింది, ఇది 17.36 శాతం మొత్తం నిర్వహణ వ్యయాల పెరుగుదలను అధిగమించింది, ఈ సాధనలో ప్రధాన కారకాలు, ఐపిపిబి కస్టమర్-సెంట్రిక్ మరియు కాస్ట్-ఎఫెక్టివ్ బ్యాంకింగ్ మోడల్ యొక్క శక్తిని ప్రదర్శిస్తాయి.

"ఐపిపిబి విజయగాథ అంకితభావంతో కూడిన బృందం, వాటాదారులు మరియు ముఖ్యంగా ఏడు కోట్ల కంటే ఎక్కువ విలువైన కస్టమర్లతో కూడిన తమ కుటుంబం యొక్క ట్రస్ట్ సమిష్టి కృషికి నిదర్శనం" అని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఎండీ డసిఈఓ శ్రీ జె వెంకట్రాము పేర్కొన్నారు. "జన్ ధన్, ఆధార్, ఇండియా స్టాక్, మొదలైన విధాన కార్యక్రమాలకు ధన్యవాదాలు. ఐపిపిబి విజయగాథను ముందుకు తీసుకెళ్లడంలో అద్భుతంగా దోహదపడిన ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ డొమైన్‌లో విభిన్న బ్యాంకింగ్ కేటగిరీ, ఇ-కెవైసీ మొదలైన రెగ్యులేటరీ పుష్ వంటి వాటికి ధన్యవాదాలు. బ్యాంకు వివేకవంతమైన ఆర్థిక నిర్వహణ, రెగ్యులేటరీ మద్దతుతో, కస్టమర్ బేస్ మరియు ఉత్పత్తి సమర్పణలలో విపరీతమైన వృద్ధికి మార్గం సుగమం చేసింది" అని తెలిపారు.

నేడు ఐపిపిబి 1,55,000 పోస్టాఫీసులు (గ్రామీణ ప్రాంతాల్లో 1,35,000) మరియు 3,00,000 మంది తపాలా ఉద్యోగులతో కూడిన ప్రపంచంలోనే అతిపెద్ద పోస్టల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోవడం ద్వారా భారతదేశంలోని సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన మరియు విశ్వసనీయ బ్యాంక్‌గా మారింది. పౌరులకు కేంద్రీకృత ఆర్థిక సేవలను వారి ఇంటి వద్దకే అందించడంలో దేశం యొక్క డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా విస్తారంగా ఉంటుంది. ఈ విధంగా, సాంప్రదాయిక అడ్డంకుల కారణంగా సాంప్రదాయ బ్యాంకింగ్‌ను పట్టుకోవడంలో విఫలమైన చోట, జాతీయ స్థాయిలో ఒక ఫిజిటల్ బ్యాంకింగ్ సర్వీస్ ప్లాట్‌ఫారమ్ సృష్టించబడింది.

ఒక లక్ష్యంతో చేసిన ఈ ప్రయాణం సమిష్టి కృషి. ఐపిపిబి ప్రయాణంలో అపారమైన సహకారం అందించిన పోస్ట్‌మెన్/గ్రామీణ డాక్ సేవకుల సేవలకు రుణపడి ఉంటుంది. ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన శ్రమయోగుల కోసం లోన్ రెఫరల్ సేవలు, తక్కువ ఖర్చుతో కూడిన ఆరోగ్యం, అంత్యోదయ శ్రామిక్ సురక్ష యోజన, పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్, ఆధార్ వంటి పౌర సేవల కార్యక్రమాలతో సహా కొత్తగా ప్రవేశపెట్టిన సేవలతో ఐపిపిబి ఆర్థిక శ్రేయస్సు యొక్క విత్తనాలను విత్తడం కొనసాగిస్తుంది. మొబైల్ అప్‌డేట్, చైల్డ్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ లావాదేవీలు (ఏఇపిఎస్), పౌరులకు ప్రభుత్వానికి ప్రవేశం కల్పిస్తుంది. పిఎం కిసాన్ వంటి ప్రత్యక్ష ప్రయోజన బదిలీ కార్యక్రమాలను అందిస్తోంది. "నివేశక్ దీదీ" వంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా లబ్ధిదారులకు చేరువయ్యాయి మరియు భవిష్యత్తులో సాధికారత కలిగిన భార తదేశానికి బలమైన పునాది వేయడా నికి అవసరమైన ఆర్థిక అక్షరాస్యతను అందించడంలో వారికి సహాయప డింది.

ముందుకు వెళుతున్నప్పుడు ఐపిపిబి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఉపయోగించి చివరి మైలు యాక్సెసిబిలిటీ అంతరాలను తగ్గించే యూనివర్సల్ సర్వీస్ ప్లాట్‌ఫారమ్‌గా రూపాంతరం చెందాలని లక్ష్యంగా పెట్టుకంది. భారత ప్రభుత్వానికి చెందిన 100 శాతం ఈక్విటీతో ఐపిపిబిని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సెప్టెంబర్ 1, 2018న ప్రారంభించారు. భారతదేశంలోని సామాన్యులకు అత్యంత అందుబాటులో ఉండే, సరసమైన మరియు విశ్వసనీయమైన బ్యాంక్‌ను నిర్మించాలనే దృక్పథంతో బ్యాంక్ ఏర్పాటు చేయబడింది. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ యొక్క ప్రాథమిక ఆదేశం అన్‌బ్యాం కింగ్ డ అండర్బ్యాంక్డ్ కోసం అడ్డంకులను తొలగించడం మరియు పోస్టల్ నెట్‌వర్క్‌ను ప్రభావితం చేస్తూ చివరి మైలును చేరుకోవడం.ఐపిపిబి రీచ్ మరియు దాని ఆపరేటింగ్ మోడల్ ఇండియా స్టాక్ యొక్క కీలక స్తంభాలపై నిర్మించబ డింది. సిబి-ఇంటిగ్రేటెడ్ స్మార్ట్‌ఫోన్ మరియు బయోమెట్రిక్ పరికరం ద్వారా కస్టమర్ల ఇంటి వద్ద సరళమైన మరియు సురక్షితమైన పద్ధతిలో పేపర్‌లెస్, క్యాష్‌లెస్ మరియు ప్రెజెన్స్-లెస్ బ్యాంకింగ్‌ను ఎనేబుల్ చేస్తుంది. పొదుపుతో కూడిన ఆవిష్కరణలను ఉపయోగించుకోవడం మరియు సామాన్యులకు బ్యాంకింగ్ సౌలభ్యంపై అధిక దృష్టితో ఐపిపిబి 13 భాషల్లో అందుబాటులో ఉన్న సహజమైన ఇంటర్‌ఫేస్‌ల ద్వారా సరళమైన మరియు సరసమైన బ్యాంకింగ్ పరిష్కారాలను అందిస్తుంది.

ఈ నెలలో దేశీయ కోటా కింద 2 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెరను అదనంగా కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఆగష్టు 24:రాబోయే పండుగలు ఓనం, రక్షా బంధన్, శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా చక్కెరకు బలమైన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ నెలలో అదనంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల (ఆగస్టు నెల కోసం ఇప్పటికే 23.5 ఎల్ఎంటీలకు పైగా కేటాయింపు) చక్కెరను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తోంది. దేశీయ మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చే ఈ అదనపు చక్కెరతో దేశమంతటా సరైన ధరలు కొనసాగుతాయి.

గత ఏడాది కాలంలో అంతర్జాతీయ చక్కెర ధరలు 25% పెరిగినప్పటికీ, దేశంలో చక్కెర సగటు చిల్లర ధర కిలోకు ?43.30గా ఉంది, పరిమిత పరిధిలోనే కొనసాగే అవకాశం ఉంది. గత 10 ఏళ్లలో, దేశంలో చక్కెర ధరల్లో వార్షిక ద్రవ్యోల్బణం 2% కంటే తక్కువగా ఉంది.

ప్రస్తుత చెరకు సీజన్ (అక్టోబర్-సెప్ట

నాల్గవ జి20 సాంస్కృతిక వర్కింగ్ గ్రూప్ (సిడబ్ల్యూజి) సమావేశం వారణాసిలో ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగష్టు 24:4వ జి20 సాంస్కృతిక వర్కింగ్ గ్రూప్ (సి డబ్ల్యూ జి) సమావేశం రేపు వారణాసిలో ప్రారంభమవుతుంది, ఇది 26 ఆగస్టు 2023న సాంస్కృతిక మంత్రుల సమావేశం తో ముగుస్తుంది. జి20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు మరియు వివిధ అంతర్జాతీయ సంస్థల నుండి ప్రతినిధులు సమావేశానికి హాజరవుతారు.

గతంలో ఖజురహో, భువనేశ్వర్ మరియు హంపిలలో జరిగిన మూడు సి డబ్ల్యూ జి సమావేశాలు అలాగే నాలుగు ప్రపంచ సారాంశ వెబ్‌నార్లు విజయాన్ని సారాంశాన్ని వారణాసిలో 23-25 ??ఆగస్టు 2023 వరకు జరిగే 4వ సి డబ్ల్యూ జి సమావేశం లో సంస్కృతిని స్థానీకరించేటప్పుడు కార్యాచరణ ఫలితాలను సాధించడం, విధాన రూపకల్పన కోసం మేధోమథనం లక్ష్యంగా పెట్టుకుంది.

సి డబ్ల్యూ జి యొక్క ప్రాధాన్యతా రంగాలపై నిపుణులచే నడిచే ప్రపంచ సారాంశ వెబ్‌నార్ల నుండి వచ్చిన అంతర్దృష్టులు మరియు సిఫార్సులు "జి20 సంస్కృతి: సమగ్ర వృద్ధి కోసం ప్రపంచ కథనాన్ని రూపొందించడం" అనే పేరుతో ఒక సమగ్ర నివేదికలో పొందుపరచబడ్డాయి. ఈ నివేదిక, భారతదేశం యొక్క జి20 కల్చ్ వర్కింగ్ ప్రెసిడెన్సీ ద్వారా సాంస్కృతిక మంత్రుల సమావేశంలో భాగంగా వారణాసిలో గ్రూప్‌ను ప్రారంభించనున్నారు.

వారణాసిలో జరిగే సాంస్కృతిక మంత్రుల సమావేశం, భారత అధ్యక్షత ద్వారా నిర్దేశించిన నాలుగు ప్రాధాన్య రంగాలపై నమిష్టి చర్యలను వేగవంతం చేయడం- సాంస్కృతిక ఆస్తుల రక్షణ మరియు పునరుద్ధరణ, సుస్థిర భవిష్యత్తు కోసం జీవన వారసత్వాన్ని ఉపయోగించడం, సాంస్కృతిక మరియు సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడంమరియు సంస్కృతికి రక్షణ మరియు ప్రోత్సాహం కోసం డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించుకోవడం- పై చర్చిస్తుంది.

భారతదేశం యొక్క జి20 ప్రెసిడెన్సీలో సి డబ్ల్యూ జి, విభిన్న సంస్కృతులు మరియు వర్గాల మధ్య శాంతియుత సహజీవనం ఆధారంగా బహుపాక్షికతపై భారతదేశం యొక్క అచంచలమైన నమ్మకాన్ని హైలైట్ చేయడానికి 'సంస్కృతి అందర్నీఐక్యం చేస్తుంది' ప్రచారాన్ని ప్రారంభించింది. సి డబ్ల్యూ జి ఆగస్టు 26, 2023న ప్రచారానికి గుర్తుగా ఒక ప్రత్యేక స్టాంప్‌ను విడుదల చేస్తోంది. 'సంస్కృతి అందర్నీఐక్యం చేస్తుంది' పోస్టల్ స్టాంప్ అనుసంధానం, కమ్యూనికేషన్ మరియు యాత్ర ఆలోచనలను కలిపి ఒక విలక్షణ చిహ్నంగా రూపొందించబడింది, ఇది సాంస్కృతిక మార్పిడికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఈ సమావేశంలో, ప్రతినిధులు గంగా నది ఒడ్డున ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గంగా హారతిని అనుభవించడానికి మరియు సింహాల రాజధాని సారనాథ్ యొక్క అందమైన చరిత్రను అన్వేషించడానికి అవకాశం ఉంటుంది. జి 20 సభ్య దేశాలు మరియు ఆహ్వానిత దేశాల గొప్ప సంగీత విజ్ఞానం మరియు వారసత్వాన్ని తెలియజేస్తూ "సుర్ వసుధ" పేరుతో జి20 గప్రపంచ ఆర్కెస్ట్రా ప్రదర్శన వారణాసిలో ప్రదర్శించబడుతుంది.

ప్రతినిధులు వారణాసిలో ఉన్న సమయంలో భారతీయ శాస్త్రీయ సంగీతం మరియు నృత్య రూపాలతో సహా సాంస్కృతిక ప్రదర్శనలను కూడా చూస్తారు.

2020లో, సౌదీ అరేబియా ప్రెసిడెన్సీ కింద, జి 20 లో మొదటిసారిగా సాంస్కృతిక మంత్రులు సమావేశమయ్యారు. 2021లో, ఇటాలియన్ ప్రెసిడెన్సీ సమయంలో సంస్కృతి ఒక వర్కింగ్ గ్రూప్‌గా అధికారికీకరించబడింది, జి20 సాంస్కృతిక మంత్రుల సమావేశానికి పర్యవసానంగా 'రోమ్ సాంస్కృతిక మంత్రుల' డిక్లరేషన్'కి దారితీసింది. ఇండోనేషియా ప్రెసిడెన్సీలో 2022 నాటి 'బాలీ డిక్లరేషన్' స్థిరమైన అభివృద్ధిలో సంస్కృతి పాత్రను మరింత నొక్కి చెప్పింది. వారణాసిలో, జి20 సభ్యులు మరియు ఆహ్వానిత దేశాల సాంస్కృతిక మంత్రులు సమావేశం కావడం ఇది నాలుగోసారి.

దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో పర్యటిస్తున్న ఐఎన్ఎస్ సునయన

న్యూఢిల్లీ, ఆగష్టు 24:ఈ నెల 21వ తేదీన దక్షిణాఫ్రికాలోని డర్బన్ నౌకాశ్రయంలోకి ప్రవేశించిన ఐఎన్ఎస్ సునయన, దక్షిణాఫ్రికా నౌకాదళానికి చెందిన ఎస్ఏఎస్ కింగ్ సెఖుఖునే-ఎతో కలిసి సముద్ర ప్రయాణ విన్యాసం చేపట్టింది. డర్బన్ నౌకాశ్రయంలో, సీడీఆర్ కెన్నెత్ సింగ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ నేవల్ బేస్ డర్బన్, హెచ్‌సీఐ ప్రిటోరియా అధికారులు ఐఎన్ఎస్ సునయనకు స్వాగతం పలికారు.

భారత్-దక్షిణాఫ్రికా మధ్య 30 సంవత్సరాల దౌత్య సంబంధాన్ని గుర్తు చేసుకోవడంతో పాటు, భారత నౌకాదళం-దక్షిణాఫ్రికా నౌకాదళం మధ్య ఉమ్మడి సహకారాన్ని పెంచుకోవడం ఈ పర్యటన లక్ష్యం. నౌకాశ్రయంలో జరిగే కార్యక్రమాల్లో భాగంగా, రెండు నౌకాదళాల సిబ్బంది నౌకలను పరస్పరం సందర్శిస్తారు. తద్వారా ఉత్తమ నౌకాదళ పద్ధతులు, అనుభవాలను పంచుకుంటారు. దీంతోపాటు, సీనియర్ సైనిక అధికారులు, పౌర ప్రముఖులతో సామాజిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.

ఎల్బీనగర్ లో పసుపు జెండా ఎగరేస్తాం : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్వీ కృష్ణ ప్రసాద్

హైదరాబాద్, ఆగష్టు 24:ఎల్బీనగర్ నియోజకవర్గంలో తెదేపా బలమైన శక్తిగా ఉందని, పసుపు జెండ ఎగరేస్తామని నియోజకవర్గం ఇంచార్జ్, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్వీ కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన హయత్ నగర్ డివిజన్ కు చెందిన నూతన కమిటీని ప్రకటించారు. డివిజన్ కమిటీ నూతన అధ్యక్షునిగా మరాఠీ బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా జెంగిలి కుమార స్వామి యాదవ్ తో పాటు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్వీకే మాట్లాడుతూ? తెలంగాణ ఉద్యమంలో కూడా ఎల్బీనగర్ లో టీడీపీకి తిరుగులేదని గుర్తు చేశారు. గతంలో ఆర్ కృష్ణయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని, గత ఎన్నికల్లో టీడీపీ మద్దతుతోనే ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విజయం సాధించాడని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ టీడీపీ వెంటే ఉంటూన్నారు. ప్రతి టీడీపీ సైనికులు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజలతో మమేకమై టీడీపీ విధానాలను వివరించాలని ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎలమంచిలి వెంకట గాంధీ, తెలంగాణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు, కరణ్ చౌదరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కవులకు, కళాకారులకు ప్రముఖ స్థానం

హన్మకొండ, ఆగష్టు 24:(నేటి నిజం ప్రతినిధి): తెలంగాణలో కవులకు, కళాకారులకు ప్రముఖ స్థానం ఉందని, మరీ ముఖ్యంగా ఓరుగల్లు కళలకు కేంద్రమని ప్రభుత్వ చీఫ్ విప్ , పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కలెక్టర్, కమిషనర్ తో కలిసి జైన్ టెంపుల్, సరిగమ పార్కును చీఫ్ విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులది కీలక భూమిక అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి కవులపై , కళాకారులపై అమితమైన గౌరవం అని, అందుకే కవులకు, కళాకారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. కళాకారుల కోసం ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలో రూ.75 కోట్ల తో కాళోజీ కళాక్షేత్రం ఇప్పటికే నిర్మించడం జరుగుతోందని తెలిపా రు. నగర ప్రజలకు ఉల్లాసాన్ని కల్పిం చేందుకు ఇప్పిటికే భద్రకాళీ బండ్, పబ్లిక్ గార్డెన్, డివిజన్లలో పార్కుల ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో నగర వాసులకు ఉల్లాసాన్ని కల్పించేందుకు సరిగమ పార్కును సైతం అందుబాటులోకి తెస్తామని అన్నారు. సరిగమ పార్కును కుడా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పించి, కళాకారుల కే నిర్వహణ బాధ్యతలను కళా సంఘాలకు త్వరలో అప్పగిస్తామని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్, కమిషనర్, కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి తీవ్ర ఉద్ధతకు దారితీసింది

హన్మకొండ, ఆగష్టు 24:(నేటినిజం ప్రతినిధి): హన్మకొండ లోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు పెద్ద యెత్తున అక్కడికి చేరుకొని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద బిఆర్ఎస్ కార్యకర్తలు వినయ్ భాస్కర్ అనుచరులు జెండాలు తొడిగిన కర్రలు, రాళ్లతో బీజేపీ కార్యకర్తలు, రాకేష్ రెడ్డి అనుచరుల పై దాడులు చేశారు. పరస్పర దాడుల్లో బీజేపీ కార్యకర్తలు శ్రావణ్ యాదవ్, రాజేష్, గణేష్, నాగరాజు ల తలలు పగిలి తీవ్ర రక్త స్రావం అయింది. రాకేష్ రెడ్డి నే టార్గెట్ గా వినయ్ భాస్కర్ అనుచరులు రాళ్ళు రువ్వగా వేగంగా వచ్చి రాయి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది.

కళాభారతి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి-కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, ఆగష్టు 24: మహబూబ్ నర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలో చేపట్టిన కళాభారతి పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. గురువారం ఆయన కళాభారతి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వామి, డిప్యూటీ ఇంజనీర్ సంధ్యలు కళాభారతి పనుల పురోగతిని దగ్గర ుండి జిల్లా కలెక్టర్ కు చూపించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ? కళాభారతి పనులు నత్తనడకన నడుస్తున్నాయని, అందువల్ల ఎక్కువ మంది కూలీలను ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైతే ఎక్కువ యంత్రాలను ఏర్పాటు చేసి పనుల వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కళాభారతి పై భాగంలో నిర్మిస్తున్న షెడ్డు పనులు వారం రోజుల్లో పూర్తి చేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె సి నర్సింహులు, ఆర్ అండ్ బీ ఏఈ, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

నేపాల్‌లో లోయలో పడ్డ బస్సు -ఏడుగురు దుర్మరణం..

న్యూఢిల్లీ, ఆగష్టు 24:నేపాల్ లోని బారా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరింది. భారత యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు గురువారం తెల్లవారుజామున లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు భారతీయులుతో పాటు మరొకరు నేపాల్ కు చెందిన వ్యక్తి మరణించారు. ఈ ప్రమాదంలో 19 మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.

భారతీయ యాత్రికులతో కూడిన బస్సు ఖాట్మండు నుంచి జనక్ పూర్ వెళ్తుండగా బారాలోని చురియామై సమీపంలో తెల్లవారు జామున 2 గంటల సమయంలో 50 మీటర్ల లోయలో పడిపోయింది. మృతుల్లో మహోత్తరి జిల్లా లోహర్ పట్టికి చెందిన ఒక నేపాలీ, రాజస్థాన్ కు చెందిన ఆరుగురు భారతీయులు ఉన్నారు. ప్రమాదానికి గురైన ఈ బస్సులో డ్రైవర్లు, ఒక హెల్పర్ సహా మొత్తం 27 మంది ప్రయాణికులు ఉన్నారని డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రదీప్ బహదూర్ ఛెత్రి తెలిపారు.

ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఆగష్టు 24:ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం తో ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈశాన్య ప్రాంత అభివృద్ధి,సహకార శాఖ సహాయ మంత్రి శ్రీ బి.ఎల్. వర్మ, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం డైరెక్టర్, ఐక్యరాజ్యసమితి అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఉలికా మోడెర్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందం కింద ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ప్రగతి ని వేగంగా సమీక్షించడానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం అందిస్తుంది. పర్యవేక్షణ, మూల్యాంకనం, సామర్థ్యం పెంపుదల, ఆకాంక్షాత్మక జిల్లాలు, బ్లాక్‌లకు సహకారం పాలనలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల అమలు, ఉత్తమ విధానాలను గుర్తించి అమలు చేయడం లాంటి అంశాల్లో కూడా ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం అందిస్తుంది.

ఒప్పందంపై సంతకాలు జరిగిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడిన శ్రీ బి.ఎల్. వర్మ ఈశాన్య ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈశాన్య ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధి, రవాణా సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం సహకారంతో ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ లక్ష్యాలు సాధిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, ఆరోగ్యం, విద్య, వాతావరణ మార్పు, ఆర్థిక వృద్ధి వంటి కీలక రంగాల్లో కార్యక్రమాలు అమలు చేస్తున్న ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈశాన్య ప్రాంత ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరుచడానికి కృషి చేస్తుందన్నారు. సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకుని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం సహకారం అందిస్తున్నదని శ్రీ వర్మ తెలిపారు.

ఈ ప్రాంతంలో ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువతకు జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి నిధులు అందించే అమలు చేస్తున్న ఖఓ-ఆవలఎఔఇ పథకాన్ని రూపొందించడంలో ఈశాన్య ప్రాంత సుస్థిర అభివృద్ధి సూచిక సహాయపడింది అని మంత్రి పేర్కొన్నారు.

ఈశాన్య ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఉలికా మోడియర్ అభినందించారు. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖతో ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం ఒప్పందం కుదుర్చుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు సాంకేతిక సహాయాన్ని అందించడం ద్వారా లక్ష్యాల పురోగతిని వేగవంతం చేయడానికి జాతీయ మరియు ఉప జాతీయ ప్రయత్నాలకు ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం సహకారం అందిస్తుందని అన్నారు. కార్యక్రమాలు మరింత సమర్థంగా పటిష్టంగా అమలు చేయడానికి అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని అన్నారు.

తిరుపతిలో శాశ్వత ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ : ఏర్పాటుకు ఎఫ్ఎస్ఎస్ఎఐ హామీ

తిరుపతి, ఆగష్టు 24:భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తిరుపతి ప్రాంతంలో ఆహార పదార్థాల తయారీ నాణ్యత ను నిర్ధారించే ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గంజి కమలవర్ధన్ ప్రకటించారు. నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్ లో ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన ఎఫ్ఎస్ఎస్ఎఐ నిర్వహించిన 41వ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆ సమావేశం లో కమలవర్ధన్ మాట్లాడుతూ ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం ఆహార భద్రతను అమలు చేయడం అని, ఈ సెంట్రల్ అడ్వైజరీ కమిటీలో దాదాపు 60 మంది ప్రతినిధులు ఉంటారని, ఈ సమావేశాల నుండి సూచనలు, అభిప్రాయాలను తీసుకుని, ఆహార భద్రతా చట్టం 2006, నియమాలు, నిబంధనలలో నిరంతర ప్రాతిపదికన మార్పులను చేస్తూ ఆహార ప్రమాణాలు అమలు అయ్యేలా వాటిని నిర్ధారించి పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు

21 సైంటిఫిక్ ప్యానెల్స్ ఏర్పాటుతో సుమారు 200 మంది శాస్త్రవేత్తలు మనిషి తీసుకునే మందులు కాకుండా ఇతర ఆహార పదార్థాల ప్రమాణాలను స్టాండర్డైజ్ చేసి నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించి వాటిని చట్ట పరిధిలో నియంత్రించి పర్యవేక్షించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ఎఫ్ఎస్ఎస్ఎఐ పైనే కాక రాష్ట్ర , కేంద్ర పాలిత ప్రాంతాల ఫుడ్ సేఫ్టీ శాఖల యొక్క బాధ్యత అని గుర్తు చేశారు. దేశంలోని అందరు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ల పరిధిలోని తినుబండారాలు, ఆహార పదార్థాలు తయారు చేసే, విక్రయించే ఆపరేటర్లు, ఏజెన్సీలు దేశ వ్యాప్తంగా సుమారు 72 నుండి 75 లక్షల ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు కేంద్ర, రాష్ట్రాలలో లైసెన్సులు పొంది రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. అలాగే 5 స్టార్ హోటల్ల నుండి చిన్న స్థాయి దుకాణాలలో ఆహార పదార్థాల తయారీ, నిల్వ మరియు సరఫరా అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నాణ్యతా ప్రమాణాలు అమలు అయ్యేలా ఫుడ్ సేఫ్టీ కమిషనర్లు చూడాలని అన్నారు. నిబంధనల మేరకు నిర్ధారిత ఆహార నాణ్యతా ప్రమాణాలను అమలు చేసి ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా మిల్లెట్ (చిరు దాన్యాలను) పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరుగుతోందని, ప్రపంచంలోనే మన దేశం 14.5 మిలియన్ టన్నుల మిల్లెట్స్ ఉత్పత్తితో అగ్ర స్థానంలో ఉందని, 14 రకాల చిరుధాన్యాలను ప్రోత్సహించె చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఎఫ్ఎస్ఎస్ఎఐ 246 ల్యాబ్ లు ఉండగా, మరో 100 దాకా మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లు ఏర్పాటు చేసి పలు రకాల ఆహార పదార్థాల పరీక్షలు అక్కడికక్కడే నిర్వహించేందుకు వీలు కల్పించామని అన్నారు. నిన్న తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వాహణ అధికారి తో సమావేశమైనప్పుడు భక్తులకు అందించే ప్రసాదాల తయారీలో వాడే బియ్యం, నెయ్యి, నూనె, ఇతర పదార్థాలు సేంద్రియ ఉత్పత్తులను వాడుతున్నారని తెలిసినప్పుడు సంతోషం కలిగిందని అన్నారు. ఆ సందర్భంగానే టీ టీ డి ఈ ఓ స్థానికంగా ఒక శాశ్వత ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసి, సిబ్బందికి శిక్షణ ఇచ్చే వ్యవస్థ ఉంటే బాగుంటుందని సూచించారని తెలిపారు. తిరుపతి ప్రాంతంలో శాశ్వతం గా ఒక ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ శ్రీనివాస్ స్వాగతోపన్యాసం చేయగా సాయంత్రం వరకు కొనసాగిన సమావేశాలలో ఎఫ్ఎస్ఎస్ఎఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇనోషి శర్మ, క్వాలిటీ అండ్ అస్యూరెన్స్ విభాగం సలహాదారు సత్యన్ కుమార్ పాండా, వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ఫుడ్ సేఫ్టీ ప్రధాన కార్యదర్శులు, కమిషనర్లు,సంబంధిత రంగ నిపుణులు, అధికారులు పాల్గొన్నారు

'మేరీ మాటి మేరా దేశ్' ప్రచారంలో భాగంగా ఇప్పటి వరకు 17 లక్షలకు పైగా మొక్కలు నాటారు: శ్రీమతి మీతా రాజీవ్ లోచన్

న్యూఢిల్లీ, ఆగష్టు 24:'మేరీ మాటి మేరా దేశ్' ప్రచారం కింద ఇప్పటి వరకు 17 లక్షలకు పైగా మొక్కలు నాటారని కేంద్ర యువజన వ్యవహారాలు డ క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర యువజన వ్యవహారాల విభాగం కార్యదర్శి శ్రీమతి మీతా రాజీవ్ లోచన్ చెప్పారు. 25 వేలకు పైగా అమృత వాటికలు రూపొందించినట్లు కూడా వెల్లడించారు. భోపాల్‌లో ఆమె పర్యటిస్తున్నారు.

'మేరీ మాటి మేరా దేశ్' ప్రచారంలో 4 కోట్ల మందికి పైగా పంచప్రాణ్ ప్రమాణం చేశారని, యువత చురుగ్గా పాల్గొంటున్నారని శ్రీమతి మీతా ఆర్ లోచన్ వెల్లడించారు.

భోపాల్‌లోని తాత్యా తోపే స్టేడియంలో ఏర్పాటు చేసిన 'మేరీ మాటి మేరా దేశ్' రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న శ్రీమతి మీతా రాజీవ్ లోచన్, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

పంజాబ్ బెటాలియన్‌కు చెందిన అమరవీరుడు కెప్టెన్ దేవాశిష్ శర్మ మాతృమూర్తి శ్రీమతి నిర్మల శర్మను శ్రీమతి మీతా రాజీవ్ లోచన్ సన్మానించారు.

కర్ణాటకలో ఎన్ఈపీ రద్దు నిర్ణయంపై ఆ రాష్ట్ర ప్రభుత్వ హేతుబద్ధతను ప్రశ్నించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, ఆగష్టు 24:కర్ణాటకలో ఎన్ఈపీని రద్దు చేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర విద్య డ నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి నిర్ణయం వల్ల యువతరంపై ఎలాంటి ప్రభావం పడుతుందో తెలుసా అని ప్రశ్నించారు. ఈ రోజు మీడియాతో కేంద్ర మంత్రి మాట్లాడారు.

బాల్య సంరక్షణ, విద్యను కర్ణాటక ప్రభుత్వం వ్యతిరేకిస్తోందా అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. గ్రేడ్ 2 పూర్తి చేసే సమయానికి చిన్న పిల్లలు పునాది స్థాయి విద్య, అంకెలు నేర్చుకోవాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం కోరుకోవడం లేదా అని అడిగారు. భారతీయ బొమ్మలు, ఆటలు, ఆటల ఆధారిత అభ్యాసం, 'చెన్నెమనే'ని కర్ణాటక ప్రభుత్వం వ్యతిరేకిస్తోందా అని శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ప్రశ్నించారు. కన్నడలో నీట్, సీయూఈటీ, జేఈఈ వంటి పరీక్షలను పారదర్శక గా నిర్వహించడంతో పాటు కన్నడ, ఇతర భారతీయ భాషల్లో విద్యను బోధించడాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోందా అని అడిగారు.

పాఠశాల విద్యలో కీలకమైన బహుళాంశిక విద్య, వృత్తి విద్య, శారీరక విద్య, కళలు, క్రీడలను కర్ణాటక ప్రభుత్వం వ్యతిరేకిస్తోందా అని ప్రశ్నించారు. 'నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్' ద్వారా ప్రపంచ స్థాయి పరిశోధన సౌకర్యాలను కర్ణాటక యువత వినియోగించుకోవడం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం లేదా అని అన్నారు. 21వ శతాబ్దపు విద్యకు సంబంధించిన కొత్త పాఠ్య పుస్తకాలను వినియోగిస్తూనే, 21వ శతాబ్దంలో నూతన డ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, జీవన నైపుణ్యాలను విద్యార్థులు నేర్చుకోవాలని కర్ణాటక ప్రభుత్వం ఎందుకు కోరుకోవడం లేదని శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ నిలదీశారు. కర్ణాటక విద్యార్థులు 'నేర్చుకునే సమయంలోనే సంపాదించే' అవకాశాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. డైట్‌లు, ఎస్‌సీఈఆర్‌టీలను 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'గా మార్చడం ద్వారా, ద్వారా ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం లేదా అని శ్రీ ప్రధాన్ అడిగారు. ఎన్ఈపీ రద్దు నిర్ణయాన్ని, ఐటీ నైపుణ్యాలకు ప్రసిద్ధి చెందిన కర్ణాటక రాష్ట్ర భవిష్యత్తును భవిష్యత్తులో ప్రభావితం చేసే విషయంగా కేంద్ర మంత్రి అభివర్ణించారు.

ఎన్ఈపీపై ఆ తరహా ప్రకటనలు విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీస్తాయి కాబట్టి, విద్యను రాజకీయం చేయవద్దని శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ క

ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ సంక్షేమంపై లేదు: ఈటల రాజేందర్

హైదరాబాద్, ఆగష్టు 24:రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. సేవ్ ఎల్బీనగర్ పేరుతో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రావ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద 48గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష రెండవ రోజు గురువారం ఈటెల రాజేందర్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కు ఓటు వేసిన పాపానికి నగర శివారులలోని 5800ఎకరాల దళితుల భూములను లాక్కున్నారని అన్నారు. నాదర్ గుల్ లో 400ఎకరాలు బడంగ్పేట్ లో 40ఎకరాలు దళితుల వ్యవసాయ భూములను ప్రభుత్వం లాక్కుందని తెలిపారు. కంచె చేను మేసే చందంగా పోలీసులే కాలయములై గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంతవరకు సమంజసమంటూ మండిపడ్డారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్యం ఆదాయంపై ఉన్న శ్రద్ధ యువత భవిష్యత్తుపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఎక్సైజ్ శాఖకు మద్యం ద్వారా వచ్చిన ఆదాయం 10వేల 7వందల కోట్లు, ప్రస్తుతం 45 వేల కోట్లకు చేరుకుందని, రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలకు 25వేల కోట్లు వెచ్చిస్తుందని, మిగతా 25 వేల కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్తున్నాయని ప్రశ్నించారు. మద్యం అమ్మకాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపి ప్రభుత్వం అభివృద్ధి చెందిందని మురిసిపోతుందన్నారు. తెలంగాణలో ఎల్బీనగర్ చౌరస్తాకు ఒక చరిత్ర ఉందని, ఉద్యమ సమయంలో కులం, మతం, వర్గాలు లేకుండా నెలల తరబడి రోడ్లపై వంటావార్పు చేసారని తెలిపారు. తెలంగాణ ఏర్పడితే ఉద్యోగాలు, ప్రజల బతుకులు బాగుపడతాయని భావించి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1200మంది అమరులయ్యారని గుర్తు చేశారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, మహిళల రక్షణ కోసం అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి 48గంటల దీక్ష చేపట్టడం అభినందనీయమన్నారు. విశ్వనగరం అంటే బంగ్లాలలో ఉండేవారు ఆనందంగా ఉంటే సరిపోదు.. గుడిసెలలోని పేదవారు కూడా సంతోషంగా ఉండాలని, తెలంగాణలోని పేదలందరికీ సొంతింటి కల డబుల్ బెడ్ రూములు కట్టిస్తామన్న ప్రభుత్వం ఇప్పటికి ఎంతమంది పేదలకు ఇల్లు ఇచ్చిందో చెప్పాలన్నారు. ప్రజల ఆకాంక్షలను ఆవిరి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ లు కొప్పుల నరసింహారెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, ఆకుల శ్రీవాణి, నాయకులు చింతల సురేందర్ యాదవ్, కొత్త రవీందర్ గౌడ్, కల్లెం రవీందర్ రెడ్డి, వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, విజయ్ కుమార్, నూతి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, గీతారెడ్డి, మన్నెం అరుణ, తదితరులున్నారు.

నేడువైరాకు బాణోత్ మదన్ లాల్

– వెంకటాయ పాలెం నుంచి వైరా వరకు ర్యాలీ

ఖమ్మం, ఆగష్టు24: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారి బాణోత్ మదన్ లాల్ వైరా నియోజకవర్గానికి శుక్రవారం వస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున బాణోత్ మదన్ లాల్ కు స్వాగతం పలికేందుకు వెంకటాయపాలెం వద్ద ఉన్న కలెక్టరేట్ సమీపంలో ఖాళీ ప్రదేశం వద్ద మదన్ లాల్ కు స్వాగతం పలికి భారీ బైక్ కార్లు ర్యాలీతో వైరా వరకు చేరుకుంటుంది. ఈ స్వాగత ర్యాలీలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని వైరాలో బాణోత్ మదన్ లాల్ క్యాంపు కార్యాలయం తెలిపింది.

గ్రీన్ పార్క్ కాలనీలో డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తా.. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 24:గ్రీన్ పార్క్ కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యను త్వరలో పరిష్కరించనున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొంగర జగన్ రెడ్డి దేవాలయ చైర్మన్ వి.బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం క్యాంపు కార్యాలయంలో కలిసి గ్రీన్ పార్క్ కాలనీ రోడ్ నెంబర్ 5, 8, 9 ప్రధాన రోడ్లలో సింగరేణి కాలనీ గుడిసెల నుండి వచ్చే డ్రైనేజీ నీరు రోడ్లపై వచ్చి అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి ఒక ఫీట్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి అందజేయాలని ఆదేశించారని తెలిపారు. సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రీన్ పార్క్ కాలనీలో డ్రైనేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిబిరాలపై విస్తృత ప్రచారం చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

–ఆరోగ్యకరమైన ఓటరు జాబితాను తయారు చేయాలి

– 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి

సంగారెడ్డి, ఆగస్టు 24 (నేటినిజం ప్రతినిధి): ఆరోగ్యకరమైన ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సంగారెడ్డి నియోజకవర్గం ఏఈఆర్ఓ లు, అడిషనల్ ఏ ఈ ఆర్ ఓ లు, బిఎల్ఓ సూపర్వైజర్లు, బి ఎల్ వో లకు ఓటరు జాబితా రూపకల్పన, తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా జరిగేలా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. జెండర్ రేషియోను ప్రత్యేక శ్రద్ధతో వెరిఫై చేయాలన్నారు. 18 నుండి19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నాలుగు శాతం ఉండాలని తెలిపారు. ఏఈఆర్వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లు ప్రతి కళాశాలకు వెళ్లి ఎంతమంది ఓటరుగా నమోదయ్యారు, ఎవరు నమోదు కాలేదన్నది తెలుసుకొని అక్కడికక్కడే ఓటరు గా నమోదు చేయించాలని సూచించారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ లో పొరపాటుగా తొలగించినట్లయితే వారి నుండి ఫారమ్ 6 తీసుకుని ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. ఆరు మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న ఇండ్లను మరోసారి పరిశీలించాలని తెలిపారు. సెప్టెంబర్ 19 వరకు ప్రతి బిఎల్ఓ ఫారం 6, ఫారం 8 ఎన్ని స్వీకరించారన్న సమాచారాన్ని ప్రతిరోజు నివేదిక నివ్వాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో నిర్ణీత సంఖ్య కన్నా ఓటర్లు పెరుగుతున్నటయితే కొత్త పోలింగ్ స్టేషన్కు ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండాలన్నారు. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, కాలేజీలు, కాలనీలకు వెళ్లి అర్హులందరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు .అర్హులు ఏ ఒక్కరూ ఓటరు జాబితాలో తప్పి పొరాదన్నారు. ఆగస్టు 26, 27 సెప్టెంబర్ 2, 3 తేదీలలో ఓటరు నమోదు, మార్పులు చేర్పులకై ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నందున, బిఎల్ఓ లు వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఓటరు జాబితా తో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఫారం 6,7, మరియు 8 లతో అందు బాటులో ఉండి, స్వీకరించాలన్నారు. ప్రత్యేక శిబిరాల గురించి గ్రామంలో ముందు రోజు టామ్ టామ్ చేయిం చాలని సూచించారు.ఓటరు జాబితా నుండి చని ఓపోయిన వారిని తొలగించాలనుకుం ఓటే ఫారమ్ –7 ద్వారా ఫిర్యాదు పొందిన తర్వాత విచారణ చేసి తొలగించాలన్నారు. 80 సంవత్సరా లు దాటిన వయవృద్ధులు, వికలాంగులు తమ ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ సదుపాయం కల్పించిందని తెలిపారు. వారి వివరాలను సేకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, రెవిన్యూ డివిజనల్ అధికారులు , సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఏఈఆర్ఓ లు, అడిషనల్ ఏ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓ లు, మున్సిపల్ కమిషనర్ సుజాత పాల్గొన్నారు.

మోకాలి సర్జరీ కోసం మంత్రి ప్రశాంత్ రెడ్డి భరోసా.. రూ.లక్ష ఎల్వోసీ అందజేత

నిజామాబాద్, ఆగష్టు 24:ఎల్పూర్ మండలంలోని సాహెబ్ పేట్ గ్రామానికి చెందిన పి.అశోక్ నిమ్స్ హాస్పిటల్ లో మోకాలి సర్జరీ కోసం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి లక్ష రూపాయల ఎల్వోసీ మంజూరు చేయించారని సర్పంచ్ సుధాకర్ గౌడ్ తెలిపారు. సంబంధిత ఎల్ఓసి కాపీని వారి కుటుంబ సభ్యులకు మంత్రి గురువారం హైదరాబాద్ మంత్రి నివాసంలో అందజేశారని అన్నారు.

నిరుపేదలమైన తమకు సర్జరీ కోసం లక్ష రూపాయల ఎల్ఓసి మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చిపోలేమని, ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ గౌడ్, సాహెబ్ పేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఓటు వేయడం బాధ్యతగా భావించాలి - డిఆర్ఓ నగేష్

– ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకం

సంగారెడ్డి, ఆగస్టు 24 (నేటినిజం ప్రతినిధి): ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉండాలంటే కీలకమైన ఓటు హక్కును ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి నగేష్ అన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వయోవృద్ధులకు ఓటరు అవగాహన సదస్సు(సెమినార్/ సింపోజియం) నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనాలన్నారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు అనేక మార్పులు చేపడుతూ, వివిధ రకాల సదుపాయాలను అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నచ్చిన వ్యక్తికీ ఓటు వేసే అవకాశము ఉందన్నారు. సెప్టెంబర్ 19 వరకు మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని,అన్ని పోలింగ్ కేంద్రాలలో ముసయిదా ఓటరు జాబితాలు అందుబాటులో ఉన్నాయని,తమ పేరు జాబితాలో పరిశీలించుకోవాలని సూచించారు. అపార అనుభవం గల వయోవృద్ధులు తమ చుట్టుపక్కల గల యువతకు ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించి,ఓటరుగా నమోదయ్యేలా చైతన్య పరచాలని కోరారు. ఓటు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, ఓటును మించిన ఆయుధం లేదని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఎనభై ఏళ్ళ పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు తమ ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటును కల్పించిందని వివరించారు. వయోవృద్ధులు ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, వీల్ చైర్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేసారు. ఈవీఎం, వివి ప్యాట్ ల డెమో చేసారు. ఓటింగ్ చేయడం, వేసిన ఓటును చెక్ చేసుకోవడం పై మాక్ పోలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు వయోవృద్ధులు పలు , సలహాలు,సూచనలు చేశారు. అనంతరం వయోవృద్ధులకు సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, నారాయణఖేడ్ ఆర్డిఓ వెంకటేష్, కలెక్టరేట్ ఏఓ పరమేశ్వర్, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

ఓనమ్ పండుగ.. ప్రత్యేక రైళ్లను నడపనున్న దక్షిణ మధ్య రైల్వే..!

హైదరాబాద్, ఆగష్టు 24: ఓనమ్ పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపనున్నది. పది రోజుల పాటు జరిగే పండగ సందర్భంగా సికింద్రాబాద్ – కొల్లాం మధ్య ప్రత్యేకంగా సర్వీసులను నడుపనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 25న సికింద్రాబాద్ (07199) నుంచి రైలు సాయంత్రం 5.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రికి కొల్లాం చేరుకుంటుంది.

27న కొల్లం నుంచి రాత్రి 7 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 11.50 సికింద్రాబాద్ చేరుకుంటుంది. ప్రత్యేక రైళ్లు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సీరం, చిత్తాపూర్, రాయచూర్, మంత్రాలయం రోడ్, గుంతకల్, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, రేణిగుంట, కాట్పాడి, జోలార్పేట్టై, సేలం, ఈ-రోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, కోయంబత్తూర్, పాలక్కడ్, త్రిసూర్, అల్వే, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చంగానస్సేరి, తిరువల్ల, చెంగన్నూర్, మావెల్లికర, కాయంకులం స్టేషన్లు రెండు మార్గాల్లో రైళ్లు ఆగనున్నాయి.

అలాగే 27న సికింద్రాబాద్ 1 కొల్లామ్ (07121), 29న కొల్లామ్ 1 సికింద్రాబాద్ (07122) మార్గాల్లో నడువనున్నాయి. అలాగే 28న కాచిగూడ 1 కొల్లామ్ (07044), 30న కొల్లామ్ – కాచిగూడ (07045) మధ్య ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఇదిలా ఉండగా.. ఓనమ్ పండుగ ఈ నెల 20న మొదలు కాగా.. ఈ నెల 31న ముగియనున్నది.

ఇకపై ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పంచాయతీ కార్యదర్శులకు వేతనాలు.. బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్, ఆగష్టు 24: ఇకపై ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పంచాయతీ కార్యదర్శులకు వేతనాలు, అలవెన్స్ లు అందుతాయని ఎమ్మెల్యే, టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు.గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చాలంటే క్షేత్ర స్థాయిలో బాధ్యత కలిగిన అధికారి ఉండాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం 2019లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి నోటిఫికేషన్ వేసి నియామకం చేపట్టింది. ఇందులో భాగంగానే గురువారం రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 6 మండలాలకు చెందిన జేపీఎస్ అలాట్ మెంట్ ఆర్డర్స్ పత్రాలను రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే, టీఎస్ఆర్టీసీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఉద్యోగస్తులకు పంపిణీ చేశారు. డిచ్ పల్లి మండలానికి చెందిన 27మందికి, అదేవిధంగా ఇందలవాయి మండలానికి 9మందికి, జక్రన్ పల్లి మండలానికి సంబంధించిన 15 మందికి, మోపాల్ మండలానికి సంబంధించిన తొమ్మిది మందికి, నిజామాబాద్ రూరల్ మండలానికి చెందిన 8మందికి, అలాగే సిరికొండ మండలానికి పదిమందికి జేపీఎస్ అలాట్ మెంట్ ఆర్డర్స్ పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? పంచాయతీ కార్యదర్శులు చాలా కష్టపడి గ్రామాన్ని ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యత కూడా చాలా ఉంటుందన్నారు. మీరందరూ చాలా కష్టపడాలని ఉపన్యాసాలు సూచించారు. ఇతర రాష్ట్రాల్లో జేపీఎస్ ఉద్యోగులకు ఇచ్చే సాలరీ, వేరే రాష్ట్రాల్లో లేవు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అయితే 5వేల రూపాయలు పంచాయతీ సెక్రెటరీలకు మాత్రమే ఇస్తున్నారన్నారు. కానీ మన తెలంగాణ ప్రభుత్వం మీ కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని, కావున మీరందరూ చాలా కష్టపడి గ్రామాలను ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. వీరందరిని ప్రొబేషనరీ పీరియడ్ పేరుతో తీసుకొని తొలుత వారికి రూ.15వేల వేతనంతో మూడండ్లే ప్రొబేషనరీ పీరియడ్ను పెట్టి తర్వాత 2022 ఏప్రిల్ 12న రూ.29 వేలు చేసిందన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం నాలుగేండ్ల సర్వీస్ పూర్తి అయిన జేపీఎస్లను గ్రేడ్-4 కార్యదర్శులుగా రెగ్యులర్ చేస్తూ పదోన్నతి కల్పిస్తుందన్నారు. పల్లె ప్రగతిలో వారి పనితీరును లెక్కించి 70శాతం మార్కులు సాధించిన వారికి నేడు తొలివిడుతగా అలాట్ మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్, డిపిఓ జయసుధ, డి ఎల్ పి ఓ నాగరాజు, వివిధ మండలాల నుంచి వచ్చిన గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

60 శాతం సీట్లు బిసిలకు కేటాయించండి - బిసి సంక్షేమ సంఘం డిమాండ్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు24:(నేటినిజం ప్రతినిధి): రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేస్తే సహించబోమని, అన్ని పార్టీలు జనాభా ఢామాషా ప్రకారం బీసీలకు సీట్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరీక్ష హనుమాన్లు డిమాండ్ చేశారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీర వేణి మల్లేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు.

బీసీలకు 50 శాతం సీట్లు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించవలసిందేనని అన్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన జాబితాలో బీసీలకు కేవలం 23 సీట్లు కేటాయించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖండిస్తున్నట్లు పర్శ హన్మాండ్లు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన జాబితాను వెంటనే సవరించి, బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 శాతనీ ఉన్న బీసీలకు 20 శాతం, 10 శాతం జనాభా ఉన్న అగ్రవర్ణాలకు 60 శాతం సీట్లు కేటాయించడం శోచనీయమన్నారు. బీసీలలో 136 కులాలు ఉంటే కేవలం ఐదు కులాలకే టికెట్లు ఇచ్చారని, మిగిలిన కులాల పరిస్థితి ఏమిటని పర్శ హన్మాండ్లు ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ 25 మంది బీసీలకు టికెట్ కేటాయించిందని, ఇప్పుడు ఉన్న దానిలో హుజురాబాద్, కామారెడ్డి బీసీ టికెట్లకు కోత పెట్టడం సమంజసం కాదన్నారు.

బీసీలకు సామాజిక న్యాయం దక్కే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. బారాస పార్టీ ప్రకటించిన జాబితాను వెంటనే సవరించి బీసీలకు న్యాయం చేయాలని పర్శ హన్మాండ్లు సందర్భంగా డిమాండ్ చేశారు. సెప్టెంబర్ మొదటి వారం వరకు రాజకీయ పార్టీల వైఖరిని చూస్తామని, అప్పటివరకు మార్పులు చేర్పులు చేసి బీసీలకు న్యాయం చేస్తే సరేనని లేని పక్షంలో హైదరాబాదులో సెప్టెంబర్ 10 న ఐదు లక్షల మందితో బీసీ సింహగర్జన పెడతామని, ఆ రోజే రాజకీయ పార్టీల వైఖరిపై కార్యాచరణ ప్రకటిస్తామని పర్శ హన్మాండ్లు ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్, నాయకులు కందుకూరి రామాగౌడ్, కమలాకర్, కంచర్ల రాజు, చొక్కి కైలాస్, రుద్రవేని సుజిత్, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో చంద్రయాన్-3 సంబరాలు

కరీంనగర్, ఆగష్టు 24: (నేటినిజం ప్రతినిధి): భారత శాస్త్రవేతలకు ప్రపంచంలోనె ప్రత్యేక గుర్తింపు ఉందని ఇతర దేశాల సాంకేతిక రంగానికి మార్గదర్శకం చేస్తున్నారని ఇది చాలా గొప్ప విషయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లిలోనీ అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో స్ఫూర్తిదాయకంగా వేడుకగా నిర్వహించి సటువంటి జయహో చంద్రయాన్-3 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చంద్రయాన్ -3 గొప్పతనం గురించి మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత సాంకేతిక రంగానికి చాలా విశిష్టత ఉందని మరియు వారు కనుగొనే విషయాలు చాలా గొప్పగా ఉంటాయని మరియు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలుపుతూ ప్రతి ఒక్కరు సాంకేతిక రంగం పట్ల దృష్టి సారించి అందులోని విషయాలు సమగ్రంగా నేర్చుకొని నూతన శఖానికి భీజం వేయాలని కోరారు. నేడు మన భారత దేశ శాస్త్రవేతలు దృఢ నిశ్చయంతో , అంకిత భావంతో మొత్తం సమయాన్ని పరిశోధనకు వెచ్చించుట చాలా శుభఫలితాలు ఇస్తునాయని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో భారత దేశ శాస్త్రవేతలు చేసిన అద్భుతం చంద్రయాన్-3 అని 40 రోజుల తర్వాత యావత్ ప్రపంచంలో ఆత్రుతతో ఎదురు చూస్తున్న చివరి గట్టం వీక్షించడం, ల్యాండింగ్ సమయాన తీసుకున్న జాగ్రత్తలను చాలా చక్కగా వర్ణించారు. శాస్త్రవేతలు విక్రం సారాభాయి నుండి స్ఫూర్తి తీసుకొని భారతదేశ కీర్తి పతాకాన్ని జాబిల్లి పై సైతం రెపరెపలాడించడానికి చేసిన కృషి చాలా యోగ్యమైనదని మరియు చారిత్రాత్మకమైనదని అభివర్ణిస్తు ఈ విజయం వెనుక శాస్త్రవేతల పాత్ర ఎంతో విశిష్టంగా ఉందని యువ శాస్త్రవేతలు సైతం ఇతర వ్యవహారాలను పరిగనించకుండా కేవలం చంద్రయాన్-3 గురించి ఆలోచించడమే వారికి విజయాన్ని అందుకోవడం చాలా సునాయాసంగా మారిందని చెప్పారు. నిన్నటి సాయంత్రం 5.40 ని?ల నుండి 6.04 ని?ల వరకు జరిగిన ఉత్కంఠ మరిచిపోలేనిదని విజయవంతంగా జాబిల్లికి చేరుకోవడంతో చంద్రయాన్-2 చాలా సులభమైనదని గొప్పనైనదని అభివర్ణిం చారు. చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం ద్వారా శాస్త్రవేతలు ఒకరికి ఒకరు శుభాభినందనలు తెలియజేసుకొని చారిత్రాత్మక విజయాన్ని ఉత్సవంలా అందుకొని శుభాభినందనలు తెలిపారు.దీని ద్వారా భారత

వరాలిచ్చే కల్పవల్లి - వరలక్ష్మీ రావమ్మా

పరిచయం:

మన దేశంలోని సంస్కృతీ సంప్రదాయాలు, ఆచారాలు, మహోత్కృష్టంగా ఉంటాయి. ప్రకృతి అంతటిలోనూ దైవాన్ని దర్శించటం, ఆ దైవానికి ఆయా సందర్భాల్లో పూజలు జరపటం మన విశిష్టత. మన సంప్రదాయంలో ప్రతిరోజూ, ప్రతివారం, ప్రతి మాసం, ప్రతి తిథి, ప్రతి నక్షత్రమూ, అన్నిటికీ ప్రత్యేక ప్రతిపత్తి ఉన్నది. మన తెలుగు వారు పాటించే సంప్రదాయం చాంద్రమాసం ఇందులో ప్రతి నెలకూ వైశిష్ట్యం ఉన్నప్పటికీ, శ్రావణ మాసం విభిన్నమైన ప్రత్యేకత కలిగిన నెల. స్త్రీలు నియమ నిష్ఠలతో పాటించే వ్రతాలు, పండుగలు ఈ నెల నుండి ప్రారంభమవుతాయి. అందుకనే ఈ నెలను 'వ్రతాల నెల' అని అంటారు. శ్రావణమాసంలో శుక్రవారాలు, మంగళవారాలు ప్రత్యేకతను కలిగినవి. శుక్రవారాలు వరలక్ష్మీ వ్రతం, మంగళవారం మంగళగౌరీ వ్రతము భక్తి ప్రపత్తులతో స్త్రీలు జరుపుకుంటారు.

శ్లోకం: లక్ష్మీం క్షీర సముద్ర రాజతనయాం శ్రీరంగ ధామేశ్వరీం,
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీ మన్మంద కటాక్షలబ్ధివిభవత్ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజం వందే ముకుందప్రియం॥

శ్రీ మహాలక్ష్మీ వైశిష్ట్యం:

వైకుంఠపురంలో ఉన్న శ్రీమహాలక్ష్మీ క్షీరసాగరంలో ఉద్భవించింది. స్వర్గంలో స్వర్ణలక్ష్మి, ఇంద్రలక్ష్మి, మహారాజులపాలిట రాజ్యలక్ష్మి, స్త్రీలకు ఆమె సౌభాగ్యలక్ష్మి, వరాలనిచ్చే వరలక్ష్మి. భక్తితో వేడుకుంటే కోరిన వరాలను ప్రసాదించే కల్పవల్లి వరలక్ష్మీ దేవి. శ్రీమహావిష్ణువు దేవేరి లక్ష్మీదేవి, అష్టావతారాలలో వరలక్ష్మీ ఒకరు. మహాలక్ష్మీ సంపదల తల్లి, సంపద అనే మాటకు సనాతన ధర్మంలో అనేక అర్థాలున్నాయి. ధనం, పుష్టి, ఆరోగ్యం, మిత్రత్వం, సౌమనస్యం, శాంతి, కలహంలేని పరిస్థితి బలం అనుకూలమైన కుటుంబం, కార్యసిద్ధి, విజయం, చిరునవ్వు, ఇవన్నీ లక్ష్మీ రూపాలు. ఈ సంపదలన్నింటి సమాహార స్వరూపాన్ని లక్ష్మీదేవిగా ఉపాసించారు మహర్షులు. ఇవన్నీ శ్రీవిభూతులు. వీటిని పొందాలంటే తగిన సాధన, అర్హత ఉండాలని ధార్మిక గ్రంథాలు బోధించాయి. మహాభారతంలో భీష్ముడు గొప్ప వృత్తాంతాన్ని వివరించారు. ఒకప్పుడు దైత్యులవద్ద లక్ష్మీదేవి నెలకొని సంపదలన్నీ ప్రసాదించింది. కానీ, ఒకసారి వారిని వదలి, యోగ్యుడైన ఇంద్రుడి ముందు ప్రత్యక్షమైంది.

'శ్రీమహాలక్ష్మిని' ఉద్దేశించి అమ్మా! నువెవ్వరు? ఎందుకు వచ్చావు? ఎక్కడినుంచి వస్తున్నావు? ఎక్కడికి వెళుతున్నావు? అని ప్రశ్నించాడు దేవేంద్రుడు. అప్పుడు శ్రీమహాలక్ష్మి దేవేంద్రుడితో సంభోదిస్తూ... ఒకప్పుడు దైత్యులు ధర్మనిరతులై, ధైర్యంతో సత్యాన్ని, సన్మార్గాన్ని వదలకుండా ఉండేవారు. అందుకే వారివద్ద నేనున్నాను. నా ఉనికితో వారంతా ఉన్నత స్థితిని, వైభవ విజయాలను అనుభవించారు. కానీ, స్వయంగా ధన మదంతో, విజయాల గర్వంతో సత్య, ధర్మాలను విడిచిపెట్టారు. ధర్మవిరుద్ధమైన భోగాల వెంట పడ్డారు. క్రోధాల్ని పెంచుకున్నారు. ఈర్ష్యాసూయలకు లోనయ్యారు. దానితో వారిని వదిలి పెట్టాను. పరిశుభ్రత, సదాచారం, క్రమశిక్షణ ఉన్నంతకాలం వారివద్ద ఉన్నాను. సధర్మాన్ని పాటించేవారివద్ద, ధైర్యంతో సత్కార్యాలు చేసేవారి చెంత నేనుండి కరుణిస్తాను. దానం, అధ్యయనం, దైవపూజ, గురుపూజ, అతిథిపూజలను పాటించేవారి ఇంట నేనుంటాను. ఇంటిని శుభ్రంగా ఉంచినవారు, స్త్రీలను గౌరవించేవారు, జితేంద్రియులు, సత్యవాదులు నా కరుణకు తగినవారు. దయామయులు, కృతజ్ఞులు, ప్రియంగా మృదువుగా మాట్లేవారు, నియమబద్ధంగా జీవించేవారు..... నా అనుగ్రహానికి పాత్రులు. వారిని నేను విడిచిపెట్టను, సంధ్యాకాలంలో నిద్రపోనివారు, తల్లిదండ్రులను, ఆచార్యులను గౌరవించేవారు, సంపదలకు అర్హులు. దానవులు భోగలాలసులై ఈ మర్యాదలన్నీ అతిక్రమించటంచేత వారి స్థానాలను నేను వదిలిపెట్టాను. ధర్మ, సత్య, శీలాదిసద్గుణాలను కలిగిఉన్న కారణంగా నిన్ను అనుగ్రహిస్తున్నాను. అన్న లక్ష్మీదేవి మాటలు విని ఇంద్రుడు ఆమెను పూజించాడు. ఈ వృత్తాంతము 'భారతం' శాంతి పర్వంలోనిది. పాలకులు, ప్రజలు భోగాలాలస వీడి నీతినియమాలతో జీవన విధానాన్ని అలవర్చుకోవడమే నిజమైన లక్ష్మీవ్రతం. మంచి లక్షణాల స్వరూపమే లక్ష్మీదేవి అనేది సారాంశం. పై ఇతివృత్తం ద్వారా భీష్ముడు ధర్మరాజుకు గొప్ప హితము బోధించాడు.

వరాలతల్లి 'వరలక్ష్మీ'

శావణమాసంలో రెండవ శుక్రవారం వరలక్ష్మీ నామాంకితమైన శుభదినం. సిరిసంపదలను కాంక్షించే మానవులందరూ శ్రద్ధగా శ్రీమహాలక్ష్మీని విశేష పూజలతో, వ్రతాచరణతో మొక్కుకొనే చక్కని సందర్భం. లక్ష్మీ అంటే సిరిసంపదలే కాదు. కళలూ, కాంతులనూ, శోభనలనూ, సౌందర్యాన్ని, శుభాలను సూచిస్తుంది. వాటన్నింటికీ వరలక్ష్మీదేవి అధిష్టానదేవత. ఆమె అష్టలక్ష్మీ స్వరూపిణీ. మనిషి యోగక్షేమాలకూ,

సుఖజీవనానికీ, కావలసిన వనరులనూ ఎనిమిది భాగాలు చేస్తే అవన్నీ లక్ష్మీదేవి రూపాలే. "ఆదిలక్ష్మీ, ధాన్యలక్ష్మీ, ధైర్యలక్ష్మీ, గజలక్ష్మీ, సంతానలక్ష్మీ, విజయలక్ష్మీ, విద్యాలక్ష్మీ, ధనలక్ష్మీ" అని వరలక్ష్మీ తల్లి అష్టరూపాలు. ఆమెను పూజిస్తే అన్ని లభిస్తాయి. మనకే కాదు, ఆమె సమస్త దేవతా వనితలను వశంచేసుకున్న మహారాణి. బ్రహ్మకూ, ఇంద్రుడికీ, గంగాధరుడుకీ వైభవాన్నిచ్చేది వరలక్ష్మీ తల్లి కటాక్షమే. ఆ వరలక్ష్మీ దేవి పేరున ఉన్న వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిర్మలమైన మనస్సు, నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమే కాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అర్థం కూడా ఉంది. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేసుకోవచ్చు. వరలక్ష్మీ వ్రత కథలోని నాయిక చారుమతి. చారుమతి ఈ సులక్షణాల వల్లనే వరలక్ష్మీ కరుణకు నోచుకుందని పురాణ సందేశం. వరలక్ష్మీ వ్రతానికి ఆది దేవతయైన లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. 'శ్రీ వరలక్ష్మీ నమస్తు వసుప్రదే, సుప్రదే' శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీ వ్రతంతో ధన, కనక, వస్తు, వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవార వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలిగి లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుంది.

వరలక్ష్మీ వ్రతం: పూజా విధానం.. పాటించాల్సిన నియమాలు, తోరం, వ్రత కథ

శ్రీమహావిష్ణువు జన్మ నక్షత్రం శ్రావణం పేరుతో వచ్చే మాసం శ్రావణం. చాంద్రమాన ప్రకారం.. తెలుగు సంవత్సరాదిలో ఐదో నెల శ్రావణం. ఈ నెలలో నోములు, వ్రతాలు, పూజలకు ప్రశస్తి. భక్తితో వేడుకుంటే కోరిన వరాలను ప్రసాదించే కల్పవల్లి వరలక్ష్మీ దేవి. శ్రీమహావిష్ణువు దేవేరి లక్ష్మీదేవి అష్టావతారాలలో వరలక్ష్మీ ఒకరు. ఆ వరలక్ష్మీ దేవి పేరున ఉన్న వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిర్మలమైన మనస్సు, నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అర్థం కూడా ఉంది.

వ్రత విధానం

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి, కలశం ఏర్పాటుచేసుకోవాలి. అమ్మవారి ఫొటో లేదా రూపును తయారుచేసి అమర్చు కోవాలి. పూజాసామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి.

వరలక్ష్మి పూజా సామగ్రి:

పసుపు, కుంకుమ, గంధం, విడిపూలు, పూల మాలలు, తమలపాకులు, 30 వక్కలు, ఖర్జూరాలు, అగరవత్తులు, కర్పూరం, చిల్లర పైసలు, తెల్లని వస్త్రం, రవికల గుడ్డ, మామిడి ఆకులు, ఐదు రకాల పండ్లు, అమ్మవారి ఫోటో, కలశం, కొబ్బరి కాయలు తెల్ల దారం లేదా నోము దారం, లేదా పసుపు రాసిన కంకణం, ఇంటిలో తయారుచేసిన నైవేద్యాలు, బియ్యం, పంచామృతాలు. దీపపు కుందులు, ఒత్తులు, నెయ్యి.

వరమహాలక్ష్మీ అమ్మవారి కలశ స్థాపన, అలంకరణ

శ్రావణమాసం పేరు చెప్పగానే గుర్తుకువచ్చేది వరలక్ష్మీ వ్రతం. తెలుగు రాష్ట్రాల్లోని హిందువులు అందరూ ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. లేకపోతే ఎవరైనా చేస్తే వెళ్లి తీర్థప్రసాదాలు, శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం రోజున తెల్లవారుజామునే నిద్రలేచి, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఇంటికి ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి, మండపాన్ని ఏర్పాటుచేయాలి. మండపంలో బియ్యం పోసి అందంగా తీర్చిదిద్ది, అందులో కలశాన్ని ఉంచి, మర్రి, మామిడి, మేడి, జువ్వి, రావి చిగుళ్లను అందులో వేయాలి. కలశంపై కొబ్బరికాయ ఉంచి, ఎరుపు రంగు రవిక గుడ్డను దానికి అలంకరించాలి. తొలుత కొబ్బరికాయను నునుపుగా చేసి, ఎక్కువ వెడల్పు ఉండే భాగంలో అమ్మవారి ముఖాన్ని తయారుచేయాలి. ముఖం ఏర్పాటుచేసే భాగంలోనే పసుపును ముద్దలాచేసి కొబ్బరికాయకు అద్దాలి. తర్వాత కొద్దిగా పొడి పసుపును తీసుకుని దానిపై చల్లాలి. అనంతరం మైదా పిండి తీసుకుని, అందులో కొంచెం పసుపువేసి కలపాలి. ఈ ముద్దను వేలితో బలపంలా వత్తుకుని అమ్మవారికి చెవులు, ముక్కును తయారుచేయాలి. ముందు చెవులు, తర్వాత ముక్కును కొబ్బరికాయకు పసుపు అద్దిన భాగంలో ఉంచాలి. అనంతరం సన్నని అగ్గిపుల్లతో కళ్లను ముక్కుకు ఇరువైపులా మార్కింగ్ చేసుకోవాలి. కనుబొమలు కూడా గీసి, కను పాపలకు బియ్యపు పిండి, తర్వాత కాటుకను అద్దాలి. దీనిని పక్కన ఉంచి, కలశానికి ఓ పెద్ద చెంబును తీసుకుని దానికి మధ్యలో ఓ కర్రను కట్టాలి. మరో మర చెంబును తీసుకుని ఎడమవైపునకు ఎక్కువగా ఉండేలా మరో చిన్న కర్రను కట్టి, దాని చుట్టూ రవికల గుడ్డను చుట్టాలి. పెద్దదానిపై చిన్న మర చెంబును ఉంచి, చీరలో మూడో వంతు భాగాన్ని కుచ్చిళ్లుగా వేసి అలకరించాలి. తర్వాత చేతులను అమ్మవారికి అమర్చాలి. అభయ హస్తం కొద్దిగా వెనుక్కు, వదరహస్తం కొద్దిగా ముందుకు ఉండేలా చూసుకోవాలి. కలశంపై అమ్మవారు నిలబడటానికి వీలుగా బేబీ పిల్లోలా ఉండే ఆకారాన్ని ఉంచాలి. అమ్మవారి ముఖం కలశంపైకి ఉంచడానికి ముందే నగలను అలంకరించాలి. అమ్మవారి మెడలా వాటిపై చిన్న మట్టుగిన్నె ఉంచాలి. ఇది కంఠంలా ఉంటుంది కాబట్టి, కంఠాభారణం ఉంచాలి. తర్వాత చెవుపోగులు, ముక్కుపుడక ఉంచి, కలశంపై ముఖాన్ని ఏర్పాటుచేయాలి. తర్వాత బరువు తక్కువ ఉండే కిరీటం శిరస్సుపైన ఉంచాలి. తర్వాత వరలక్ష్మీదేవిని ఆవాహనం చేయాలి. వరలక్ష్మీని కీర్తిస్తూ ధ్యాన ఆవాహన షోడశోపచారాలు, అష్టోత్తరశత నామాలతో అర్చన చేయాలి. అమ్మవారిని అష్టోత్తర శత నామాలలో ఒక్కొక్క నామానికి ఓ విశిష్టత ఉంది. వేదాల్లో వీటికి సంబంధించి 108 కథలున్నాయి. బ్రహ్మ వైవర్త, విష్ణు, స్కంద, పద్మ, ఖాండ పురాణాల్లో లక్ష్మీదేవి వైభోగం, పూజాప్రాశస్త్యం గురించి పేర్కొన్నారు.

తోరం తయారు చేసుకోవడం:

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

తోరపూజ

తోరాన్ని అమ్మవారి వద్ద ఉంచి అక్షతలతో తోరపూజ మంత్రపఠనంతో పూజించాలి. ఆ శ్లోకం చదువుతూ తోరం కట్టుకోవాలి.

బద్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం
పుత్రపౌత్రాభివృద్ధించ మమ సౌభాగ్యం దేహిమే రమే

వరలక్ష్మీ వ్రత కథ

పూర్వం శౌనకాది మహర్షులను ఉద్దేశించి సూత మహర్షి ఇలా చెప్పారు. మునులారా! స్త్రీలకు సౌభాగ్యాన్ని ప్రసాదించే ఒక వ్రతాన్ని పరమ శివుడు పార్వతికి చెప్పారు. లోకోపకారం కోరి ఆ వ్రతాన్ని గురించి మీకు తెలియజేస్తాను .శ్రద్ధగా వినండి అన్నారు. పరమేశ్వరుడు ఒకనాడు తన భస్మసింహాసనంపై కూర్చుని ఉండగా నారదమహర్షి, ఇంద్రాది దిక్పాలకులు స్తుతి స్తోత్రాలతో ఆయను కీర్తిస్తున్నారు. ఆమహత్తర ఆనంద సమయంలో పార్వతీదేవి పరమేశ్వరుడ్ని ఉద్దేశించి ప్రాణేశ్వరా! స్త్రీలు సర్వసౌఖ్యాలు పొంది, పుత్ర పౌత్రాభివృద్ధిగా తరించుటకు తగిన వ్రతం ఒకదానిని చెప్పండి అని కోరింది. అందుకా త్రినేత్రుడు దేవీ! నీవు కోరినవిధంగా స్త్రీలకు సకల శుభాలు కలిగించే వ్రతం ఒకటి ఉన్నది. అది వరలక్ష్మీవ్రతం. దానిని శ్రావణమాసం రెండో శుక్రవారం నాడు ఆచరించాలని తెలిపాడు. అప్పుడు పార్వతీదేవి దేవా! ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆదిదేవతలు ఎవరుచేశారు? ఈ వ్రతాన్ని ఎలా చేయాలో వివరంగా చెప్పండని కోరింది. కాత్యాయనీ పూర్వకాలంలో మగధ దేశంలో కుండినం అనే పట్టణం ఒకటి ఉండేది. ఆపట్టణం బంగారు కుడ్యములతో రమణీయంగా ఉండేది. ఆ పురంలో చారుమతి అనే ఒక బ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె సుగుణవతి. వినయ విధేయతలు, భక్తిగౌరవాలు గలయోగ్యురాలు. ప్రతిరోజూ ప్రాతఃకాలాన నిద్రలేచి భర్త పాదాలకు నమస్కరించి ప్రాతఃకాల గృహకృత్యాలను పూర్తిచేసుకుని అత్తమామలను సేవలో తరించేంది.

వరలక్ష్మీ సాక్షాత్కారం

వరలక్ష్మీ వ్రతానికి ఆదిదేవతయైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతీ ఈ శ్రావణ పౌర్ణమి నాటికి ముందు వచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించు... నీవు కోరిన వరాలు, కానుకలను ఇస్తానని చెప్పి అంతర్ధానమైంది. చారుమతి సంతోషించి. హే జననీ! నీకృపా కటాక్షాలు కలిగినవారు ధన్యులు. వారు సంపన్నులుగా, విద్వాంసులుగా మన్ననలు పొందుతారు. ఓ పావనీ! నా పూర్వజన్మ సుకృతం వల్ల నీ దర్శనం నాకుకలిగింది' అని పరిపరివిధాల వరలక్ష్మీని స్తుతించింది. అంతలోనే మేల్కొన్న చారుమతి అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియజేసింది. వారు చాలా సంతోషించి చారుమతిని వరలక్ష్మీవ్రతాన్ని చేసుకోమని చెప్పారు. పురంలోని మహిళలు చారుమతి కలను గురించివిని వారు కూడా పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురుచూడసాగారు. శ్రావణ శుక్రవారం రోజున పట్టణంలోని స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలారాస్నానం చేసి పట్టువస్త్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు. చారుమతి తన గృహంలో మండపం ఏర్పాటుచేసి ఆ మండపంపై బియ్యంపోసి పంచపల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మీదేవిని సంకల్ప విధులతో సర్వమాంగళ మాంగల్యే శివే సర్వార్థసాధికే శరణ్యే త్రయంబకే దేవీ నారాయణి నమోస్తుతే ! అంటూ ఆహ్వానించి ప్రతిష్ఠించింది. అమ్మవారిని షోడశోపచారాలతో పూజించి, భక్ష్య, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరాన్ని చేతికి కట్టుకుని, ప్రదక్షిణ నమస్కారాలు చేశారు. మొదటి ప్రదక్షిణ చేయగానే కాలి అందియలు ఘల్లుఘల్లున మోగాయి. రెండో ప్రదక్షిణ చేయగానే హస్తాలకు నవరత్నఖచిత కంకణాలు ధగధగా మెరవసాగాయి. మూడో ప్రదక్షిణ చేయగానే అందరూ సర్వాభరణభూషితులయ్యారు. వారు చేసిన వరలక్ష్మీ వ్రతం ఫలితంగా చారుమతి గృహంతో పాటు, ఆపట్టణంలో ఇతర స్త్రీల ఇళ్లు కూడా ధన, కనక, వస్తు వాహనాలతో నిండిపోయాయి. వారి వారి ఇళ్ల నుంచి గజ తరగరథ వాహనాలతో వచ్చి ఇళ్లకుతీసుకెళ్లారు. వారంతా మార్గమధ్యంలో చారుమతిని వేనోళ్ళ పొగుడుతూ ఆమెకు వరలక్ష్మీ దేవి కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె చేసిన వ్రతంతో తమని కూడా మహద్భాగ్యవంతులను చేసిందని ప్రశంసించారు. వారంతా ఏటా వరలక్ష్మీవ్రతం చేసి సకల సౌభాగ్యాలతో సిరిసంపదలుకలిగి, సుఖజీవనం గడిపి ముక్తిని పొందారు. మునులారా! శివుడుపార్వతికి ఉపదేశించిన ఈ వరలక్ష్మీవ్రత విధానాన్ని సవిస్తరంగా మీకువివరించాను. ఈ కథ విన్నా, ఈ వ్రతం చేసినా, ఈ వ్రతం చేసినప్పుడు చూసినా కూడా సకల సౌభాగ్యాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యైశ్వర్యాలు సిద్ధిస్తాయని సూత మహాముని శౌనకాది మహర్షులకు చెప్పారు. ఈ కథ విని అక్షతలు శిరసుపై వేసుకోవాలి. ఆ తరువాత ముత్తైదువులకు తాంబూలాలు ఇవ్వాలి. అందరికీ తీర్థప్రసాదాలు ఇచ్చి, పూజ చేసినవారు కూడా వాటిని తీసుకోవాలి. అమ్మవారికి పెట్టిన నైవేద్యాన్ని వాళ్లే ఆరగించాలి. రాత్రి ఉపవాసం ఉండి, భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. వరలక్ష్మీని పూజించడం చాలా శ్రేష్ఠం. శ్రీహరి జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు దక్కుతాయి. సర్వమంగళ సంప్రాప్తి, సకలాభీష్టం, నిత్య సుమంగళిగా వర్ధిల్లాలని మహిళలు ఈ వ్రతం చేస్తారు. వరలక్ష్మీ వ్రతంతో మనకు సర్వం ప్రాప్తిస్తాయి. శ్రీ (ధనం), భూ (భూమి), సరస్వతి (చదువు), ప్రీతి (ప్రేమ), కీర్తి, శాంతి, తుష్టి (సంతోషం), పుష్టి (బలం) కలుగుతాయి. నవకాయ పిండి వంటలు, ఫలాలను నైవేద్యంగా సమర్పించి, తొమ్మిది దారాలతో తయారు చేసిన తోరాన్ని అర్చించి, దాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. భక్తితో ప్రదక్షిణపూర్వక నమస్కారాలు పూర్తిచేసి ఇంటికి వచ్చిన ముత్తైదువులకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవాలి. వరలక్ష్మీ తల్లి దీవెనలతో ఆరోగ్య ఐశ్వర్యాల అభివృద్ధితో సర్వమానవాళి వర్ధిల్లుగాక!

సర్వేజనాః సుఖినోభవంతు.

-శారదా శృంగేరి
94902 61119

బీఆర్ఎస్ పార్టీ తరపున మూడవసారి ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఠాగోపాల్ గారిని ప్రకటించినందుకు సీఎం కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు ఎమ్మెల్యే ముఠాగోపాల్ గారిని శాలువాతో సన్మానించారు. బిఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఎస్టి ప్రేమ్, సీనియర్ నాయకులు ఎస్ టి అశోక్, వెంకటేష్ తదితరులు

అంతరిక్ష విజ్ఞానంలో దేశ ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు24:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం అంతరిక్ష విజ్ఞానంలో దేశ ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) భవిష్యత్తులో చేపట్టబోయే ప్రతిష్టాత్మక ప్రోజ్జెక్టు గగన్ యాన్, మంగళ యాన్ , శుక్ర యాన్ మరియు సూర్యునిపై పరిశోధనలకు ఆదిత్య ?ఎల్ ఎ కార్యక్రమం, చంద్రునిపై ఉన్న హేలియం, ధోరియం వంటి ఖనిజ నిక్షేపాల గురించి పరిశోధనలపై గురించి వివరించారు. చంద్రయాన్ -1, 2 గురించి సి హెచ్ స్వప్న, చంద్రయాన్ -3 విశేషాలపై జి. రాజేందర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి.రాజ గోపాల్ అధ్యక్షత వహించగా, కళాశాల భౌతిక శాస్త్రం ఉపన్యాసకులు జి రాజేందర్, సిహెచ్ స్వప్నసమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజగోపాల్ మాట్లాడుతూ చంద్రుని దక్షిణ ధృవంపై సేఫ్ లాండింగ్ చేసిన మొట్ట మొదటి దేశంగా భారతదేశం అవతరించడం భారతీయులందరు గర్వపడాల్సిన సందర్భమన్నారు. అపజేయాలతో నిరాశకు గురికాకుండా, వైఫల్యాల నుండి పాఠాలు నేర్చుకొని రెట్టింపు ఉత్సాహంతో కృషి చేయడం వల్లనే చంద్రయాన్ -3 సఫలీకృతమైందన్నారు. భారతదేశానికి అపురూప విజయాన్ని అందించిన ఇస్రో శాస్త్రవేత్తలనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాఖాధిపతులు జె రవి కుమార్, పి శ్రీదేవి, వి ప్రభాకరా చారి, సంధ్యవాణి, సయ్యద్ శహభాజ్, ఉపన్యాసకులు శ్రీనివాసరెడ్డి, నరేష్, శ్రీధర్, శిరీష, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధునీకరణ మరమగ్గాలు, ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే ఔత్సాహికులకు ప్రాజెక్టు రిపోర్ట్ ఆధారంగా అవసరమైన సహాయం అందజేస్తాం

-నేడే (ఈ నెల 25 వ) తుది గడువు

-ఔత్సాహికులు తమ ప్రాజెక్టు రిపోర్టు తో కూడిన దరఖాస్తులను జిల్లా చేనేత , జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించాలి

-జిల్లా చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు సాగర్

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు24:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఆధునీకరణ మరమగ్గాలు, ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే ఔత్సాహికులకు వారి ప్రాజెక్ట్ రిపోర్టుల ఆధారంగా క్రెడిట్ లేదా మార్కెటింగ్, గైడెన్స్ లేదా ఇతరత్రా ఏదైనా సహాయం కు అవసరమైన చర్యలు శాఖ పరంగా తీసుకోనున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు సాగర్ తెలిపారు.

ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఔత్సాహికులు వ్యక్తులు , గ్రూప్ లు ఎవరైనా ఆధునీకరణ మరమగ్గాలు మరియు ప్రాసెసింగ్ యూనిట్లు ఇతర వస్త్రోత్పత్తికి సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకొనే వారు తమ యొక్క ప్రాజెక్ట్ రిపోర్టులను వారం రోజుల్లోగా సిరిసిల్ల లోని జిల్లా చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించినట్లయితే వారికి మార్కెటింగ్ , క్రెడిట్ , ఇతరత్రా అవసరమైన సహాయం చేస్తామని ఏడి పేర్కొన్నారు

మహీంద్రా విశ్వవిద్యాలయం 'స్కూల్ ఆఫ్ మీడియా' ప్రారంభం

హైదరాబాద్, ఆగష్టు 24: మహీంద్రా విశ్వవిద్యాలయం ఇటీవల డిజిటల్ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్, కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్, టెక్నాలజీ ఆధారిత రంగాలలో విస్తరించి ఉన్న రెండు అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లతో 'స్కూల్ ఆఫ్ మీడియా' ను ప్రారంభించింది. ఈ కొత్త అకడమిక్ సెషన్ 2023-24 యూనివర్శిటీ పరిధిలోని ఇతర పాఠశాలలతో పాటు ప్రారంభించారు. ఫ్లాగ్‌షిప్ ఎకోల్ సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌తో పాటు లా, మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్ పాఠశాలలు ఉన్నాయి. మౌలిక సదుపాయాలు, గాడ్జెట్ లలో మాత్రమే కాకుండా పర్యావరణ డిమాండ్‌లపై ద